
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 112 | మంగళవారం.1-7-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## మద్యం కేసు.. సిట్ అదుపులో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పీఏలు

**అమరావతి:జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మద్యం కేసులో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పీఏలు బాలాజీ, నవీన్‌ను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కాల్ లోకేషన్ ఆధారంగా వారిద్దరూ ఇందౌర్‌లో ఉన్నట్లు గుర్తించిన సిట్ అధికారులు అక్కడికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల సమయంలో బాలాజీ రూ. 8.20 కోట్లను తెలంగాణ నుంచి ఏపీకి తరలించాడు. అతడు తరలించిన సొమ్మును ఈసీ గతంలోనే స్వాధీనం చేసుకుంది.

# అమెరికాలో సిలికాన్ వ్యాలీ- అమరావతిలో క్వాంటం వ్యాలీ

**● 2026 జనవరి 1 నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్ ● క్వాంటం వ్యాలీకి అనుబంధంగా ఒక ఎకోసిస్టం ఏర్పాటు ● డీప్ టెక్నాలజీ, ఏఐ, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు ఏపీలో విస్తృత అవకాశాలు ● బహుళజాతి సంస్థలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి ● భవిష్యత్ టెక్నాలజీలను పాలనలో, ప్రజా జీవనంలో సమ్మిళితం చేయటమే నా లక్ష్యం ● అమరావతి క్వాంటం వ్యాలీ నేషనల్ వర్క్ షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ● నేషనల్ వర్క్ షాప్‌లో క్వాంటం కంప్యూటర్ ప్రోటోటైప్ ప్రదర్శన**









**విజయవాడ,జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2026 జనవరి 1 నాటికి క్వాంటం వ్యాలీ ప్రారంభం అవుతుందని ఆయన వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ భాగస్వామ్యంతో ఈ క్వాంటం వ్యాలీ పార్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీపై ఏర్పాటు చేసిన నేషనల్ వర్క్ షాప్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విజయవాడలో నిర్వహించిన నేషనల్ వర్క్ షాప్‌కు ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన ప్రముఖ బహుళ జాతి సంస్థల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్‌ను భారత్ అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వర్క్ షాప్‌లో సీఎం మాట్లాడుతూ " నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఐటీ పరిశ్రమ విస్తరిస్తోంది. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను కలిసి ఐటీ విస్తరణపై చర్చించా. పీపీపీ విధానంలో హైటెక్ సిటీ కట్టాలని ఎల్ అండ్ టీని కోరాను. ఆ తర్వాత ఆ సంస్థ బెంగుళూరు, గురుగాంవ్‌లోనూ ఐటీ భవనాలు కట్టింది. భవిష్యత్ లో భారత్ అతిపెద్ద ఐటీ హబ్ గా మారుతుందని అప్పుడే చెప్పాను. ఉమ్మడి ఏపీలో ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాను. రాజధాని అమరావతికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నాయి. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తాం. అమరావతికి రావాలని స్టార్టప్ కంపెనీలను ఆహ్వానిస్తున్నాం" అని సీఎం చంద్రబాబు వివరించారు.

**2026 జనవరికి అమరావతిలో క్వాంటం వ్యాలీ** నేషనల్ క్వాంటం మిషన్‌ను కేంద్రం ప్రకటించిన వెంటనే అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ లాంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. "క్వాంటం వ్యాలీ పార్క్ కు అనుబంధంగా పూర్తిస్థాయి ఎకో సిస్టమ్ ఏర్పాటు చేసి, వందకు పైగా యూజ్ కేసెస్ ను పరీక్షిస్తాం. ఓ మిషన్ తీసుకువచ్చి అమరావతికి క్వాంటం కంప్యూటర్ వచ్చేసింది అనుకోవటం లేదు. వివిధ ఉపకరణాల నుంచి రియల్-టైమ్ డేటా విశ్లేషణకు, వ్యవసాయంలో మట్టి తేమ వంటి అంశాలను పర్యవేక్షించడానికి క్వాంటం కంప్యూటింగ్ అవసరం. క్వాంటం టెక్నాలజీ, డీప్ టెక్నాలజీ, ఏఐలు ఇప్పుడు సరికొత్త సాంకేతిక విప్లవం. ఈ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఎరో స్పేస్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో చాలా అవకాశాలు ఉన్నాయి. ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. ఆగస్టు 15 నుంచి వందశాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తాం. డేటా లేక్‌పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది. పౌరుల నివాసాలు జియో ట్యాగింగ్, సర్వీస్ డెలివరీ, ఆన్ లైన్ ఫైల్స్, క్లౌడ్ డేటాలను పాలనలో వినియోగిస్తున్నాం. సీసీ కెమెరాలు, సెన్సార్లు, వేరబుల్స్ ద్వారా రియల్ టైమ్ డేటా వస్తోంది. వీటిని విశ్లేషించాలంటే క్వాంటం కంప్యూటింగ్ అవసరం. వ్యవసాయ రంగంలో భూమిలో తేమ, ఎరువుల వినియోగం లాంటి అంశాలను కూడా క్వాంటం కంప్యూటింగ్ తో అనుసంధానిస్తే అద్భుతాలు చేయొచ్చు. క్వాంటం టెక్నాలజీలో స్టార్టప్‌లు కూడా వస్తే అవకాశాలు విస్తృతం అవుతాయి. ఫార్మా రంగంలోనూ, వ్యక్తుల ఔషధ వినియోగం వంటి వాటిపై కూడా పరిశోధనలు సాగించవచ్చు. క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతను మరో స్థాయికి చేరుస్తుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**క్వాంటం టెక్నాలజీలో పెట్టుబడులు, స్టార్టప్‌లకు ఆహ్వానం**

క్వాంటం రంగంలో స్టార్టప్‌లు రావడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఆవిష్కరణకు ఆకాశమే హద్దు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి సహా ఐదు ప్రాంతాల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటుచేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమలు, స్టార్టప్‌లకు సూచించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఈ మూమెంటంలో బహుళజాతి కంపెనీలు భాగస్వాములు కావాలి. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. భారత్‌లోనే ఉత్పత్తులు తయారు చేసి ఇక్కడి మార్కెట్‌ను వినియోగించుకోవాలి. ఏపీలోనూ వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్‌ను తయారుచేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నాం. పాలనలో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం తీసుకురావడానికి ఐటీ ఒక్కటే మార్గమని బలంగా విశ్వసించాను. హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించడం ద్వారా ఒక బలమైన ఐటీ ఎకోసిస్టమ్‌ను సృష్టించాం. ఫలితంగా ఇప్పుడు సైబరాబాద్ ప్రపంచ ఐటీ కేంద్రంగా మారిందని గుర్తుచేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. అమరావతి క్వాంటం వ్యాలీ దేశానికి మార్గనిర్దేశనం చేయాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**క్వాంటం టెక్నాలజీ విజన్ లక్ష్యాలను మంత్రి లోకేష్ సాధించాలి** కార్నెగీ మెలన్ యూనివర్సిటీలో చదువుకున్న నారా లోకేష్ ఐటీ శాఖ మంత్రిగా ఉండటం సంతోషదాయకమని గతంలో ఈ శాఖను గ్రాడ్యుయేషన్ చదువుకున్నవారు నిర్వర్తించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. లోకేష్‌కు క్వాంటం వ్యాలీ ద్వారా ఒక విజన్ లక్ష్యాలను సాధించే బాధ్యతను అప్పగించానని ముఖ్యమంత్రి తెలిపారు. తాను నిత్య విద్యార్థినని, భవిష్యత్ టెక్నాలజీని పాలనకు, అభివృద్ధికి ఎలా సమ్మిళితం చేయాలన్నదే తన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ లక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం సహకారంతో సాధిస్తామని ఆయన అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటర్ ప్రోటోటైప్‌ను ఐబీఎం నేషనల్ వర్క్ షాప్‌లో ప్రదర్శించింది.

# అంచనాలకు అందని ఏపీ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుల ఎంపిక





**న్యూ ఢిల్లీ,** బీజేపీ తన వ్యూహాత్మక నిర్ణయాలతో ఎప్పుడూ ఆశ్చర్యపరుస్తూ ఉంటుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల ఎంపికలో కూడా ఈ విషయం మరోసారి స్పష్టమైంది. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌ను, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా సీనియర్ నేత ఎన్. రామచంద్ర రావును పార్టీ ఎంపిక చేసింది. ఈ రెండు స్థానాల కోసం అనేకమంది పోటీలో ఉన్నప్పటికీ, ఆరెస్సెస్ అండదండలు ఉన్నవారికి, పార్టీలో సుదీర్ఘ అనుభవం కలిగినవారికి, సౌమ్యులకు ఈ బాధ్యతలను అప్పగించింది.

**ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్**

ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్ష పదవి కోసం విష్ణువర్ధన్ రెడ్డి, భానుప్రకాశ్, డాక్టర్ పీవీ పార్థసారథి, సుజనా చౌదరి, ఆదినారాయణ రెడ్డి తదితరులు పోటీ పడ్డారు. అయితే, పార్టీ హైకమాండ్ పీవీఎన్ మాధవ్‌ను ఎంపిక చేసింది. ఆరెస్సెస్‌తో బలమైన సంబంధాలు మాధవ్ ఎంపికకు బలమైన కారణం. పైగా ఆయన రెండోతరం బీజేపీ నాయకుడు. ఆయన తండ్రి పీవీ చలపతి రావు సీనియర్ బీజేపీ నేత. గతంలో ఆరేళ్లపాటు ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. మాధవ్ బీసీ నేత కావడం మరో కారణం. అన్నిటికీ మించి సౌమ్యుడు. రాజకీయ వివాదాలకు దూరంగా ఉంటారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో ఆ పార్టీలతో కూడా సమన్వయం చాలా అవసరం.

# తెలంగాణ భవన్‌లో లాల్ దర్వాజా బోనాలు ఘనంగా ప్రారంభం.

**తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం.**



**న్యూ ఢిల్లీ,** లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ప్రదర్శనను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ రోజు ప్రారంభించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహంకాళి అమ్మవారికి బోనం ఎత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో, పూర్ణకుంభాలతో, మంగళ వాయిద్యాల నడుమ గవర్నర్‌కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా. శశాంక్ గోయల్ కూడా గవర్నర్‌కు సత్కారాన్ని అందజేశారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ భవన్ వేదికగా గత పదకొండు సంవత్సరాలుగా నిరాటంకంగా లాల్ దర్వాజా బోనాలు నిర్వహిస్తున్న సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ కమిటీ యొక్క కృషి ప్రశంసనీయం. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను దేశ రాజధానిలో ప్రతిఫలింపజేస్తూ, సమాజానికి శక్తినిచ్చే ఈ విధమైన ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని" అభిప్రాయపడ్డారు. అలాగే, ఢిల్లీలో నివాసముంటున్న తెలంగాణ ప్రజలతోపాటు ఇతర రాష్ట్రాల భక్తులకు కూడా ఈ ఉత్సవం ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోందని పేర్కొన్నారు. ı ఈ సందర్భంగా సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఈ ఉత్సవాలను ఢిల్లీలో ఘనంగా నిర్వహించే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, న్యూఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి ఏ.పి. జితేందర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా భక్తుల ఆకాంక్షలను గౌరవిస్తూ ఢిల్లీలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రదర్శించే ఈ మహోత్సవాలకు సంపూర్ణ మద్దతునిచ్చినందుకు తెలంగాణ భవన్ రెసిడెంట్ కమీషనర్ డా. శశాంక్ గోయల్, ఇతర అధికారులు, సిబ్బందికి వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన్ అధికారులు, ఇతర సిబ్బంది, పలువురు తెలుగు సంఘాల ప్రతినిధులు, కళాకారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE VII ADD SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION) VIJAYAWADA**

IA : 1027/22
IA : 274/20
OS : 1002/2013

P. Pullaiah......
---------Petitioner
And
1. K. Yesu babu, S/o Kotaiah
2. Shaik Nagulmeera S/o Jamil saheb
3. Devani Anjani Devi
4. Siddineni Lakshmi Kumari
5. Shaik Server Saheb, R/o Chittinagar, Vijayawada
6. Shaik Hussain Saheb, S/o Shabuddin Saheb, R/o P-Ny navaram, Vijayawada Rural
---------Respondents

పై నెంబర్ పిటీషను పిటిషనరు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు పిటీషన్ పై Respondents కు నోటీస్ నిమిత్తం ది.2-7-25 వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న తెలుపుకోగలరు లేనియెడల పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడం అయినది.

( శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారము )
**వాయిదా తేదీ 2- 7-25**
**ఇట్లు**
**A.SIMHACHALAM**
**పిటిషనర్ తరపున అడ్వకేట్**



**IN THE COURT OF THE HON'BLE VII ADD SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION) VIJAYAWADA**

IA : 1028/22
IA : 273/20
OS : 1002/2013

P. Pullaiah......
---------Petitioner
And
1. K. Yesu babu, S/o Kotaiah
2. Shaik Nagulmeera S/o Jamil saheb
3. Devani Anjani Devi
4. Siddineni Lakshmi Kumari
5. Shaik Server Saheb, R/o Chittinagar, Vijayawada
6. Shaik Hussain Saheb, S/o Shabuddin Saheb, R/o P-Nynavaram, Vijayawada Rural
---------Respondents

పై నెంబర్ పిటీషను పిటిషనరు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు పిటీషన్ పై Respondents కు నోటీస్ నిమిత్తం ది.2-7-25 వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న తెలుపుకోగలరు లేనియెడల పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడం అయినది.

( శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారము )
**వాయిదా తేదీ 2- 7-25**
**ఇట్లు**
**A.SIMHACHALAM**
**పిటిషనర్ తరపున అడ్వకేట్**


# మానసిక ఆరోగ్యానికి ప్రాముఖ్యతనివ్వాలి

**● ప్రపంచ ఆరోగ్య కేంద్రంగా మన దేశం అభివృద్ధి సాధిస్తోంది ● ఇండ్లాస్ హాస్పిటల్స్ ఎం.ఫిల్ క్లినికల్ సైకాలజీ, పీడీసీపీ కోర్సుల ప్రారంభం కార్యక్రమంలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ● ప్రతి లక్ష మంది జనాభాకు ముగ్గురు మానసిక వైద్యులు అవసరం ● సినిమాల్లో మానసిక వైద్యులను చులకన చేయడం మానుకోవాలి ● విశాఖలో మెంటల్ హెల్త్ ఎక్సెలెన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తాం ● డాక్టర్ ఇండ్ల రామ సుబ్బారెడ్డి అధ్యక్షుడిగా ఎక్సెలెన్స్ సెంటర్ నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తాం ● ఇండ్లాస్ హాస్పిటల్స్ లో ఎం.ఫిల్, పీడీసీపీ కోర్సులు ప్రారంభించడం అభినందనీయం ● రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్**

**విజయవాడ: జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికీ ప్రతి ఒక్కరూ ప్రాముఖ్యతనివ్వాలని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. ప్రజలందరూ మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే వికసిత భారత్ లక్ష్యం సిద్ధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నగరంలోని ఇండ్లాస్ హాస్పిటల్స్ లో ఎం.ఫిల్ క్లినికల్ సైకాలజీ, పీడీసీపీ కోర్సులను ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కోర్సుల్లో చేరిన అభ్యర్థులకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచ ఆరోగ్య కేంద్రంగా మన దేశం అభివృద్ధి సాధిస్తోందని, అభివృద్ధి చెందిన దేశాల నుంచి సైతం మెరుగైన వైద్యం కోసం ప్రజలు మన దేశానికి తరలివస్తున్నారని తెలిపారు. ప్రపంచ స్థాయి వైద్య చికిత్సలు అతి తక్కువ వ్యయంతోనే ఇక్కడ అందుబాటులో ఉండటమే ఇందుకు కారణమని విశ్లేషించారు. మానసిక ఆరోగ్యం పట్ల, మానసిక వైద్యం పట్ల సమాజంలో చిన్నచూపు ఉందని, మానసిక రుగ్మతలతో బాధపడేవారిని చులకనగా చూడటం వల్ల వారు మరింత కుంగుబాటుకు గురవుతున్నారని అన్నారు. మానసిక రుగ్మతలను సైతం ఆరోగ్య సమస్యలుగానే పరిగణించి చికిత్సనందించాలని సూచించారు. మానసిక వైద్య సేవలను మరింత విస్తృతం చేసి, సంపూర్ణ ఆరోగ్య భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మానసిక వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ఇండ్లాస్ హాస్పిటల్స్ నందు నూతన కోర్సులను ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు. జాతీయ స్థాయిలో 80 శాతం మంది మానసిక సమస్యలతో బాధపడుతుండగా, మన రాష్ట్రంలో ఈ సంఖ్య 76.22 శాతంగా ఉందని తెలిపారు. సినిమాల్లో మానసిక వైద్యులను చులకన చేయడం మానుకోవాలని, ప్రతి ఒక్కరూ మానసిక వైద్యులను



గౌరవిస్తూ, మానసిక రోగుల పట్ల సుహృద్భావంతో వ్యవహరించాని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి లక్ష మంది జనాభాకు ముగ్గురు మానసిక వైద్యులు అవసరమని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ. 1100 కోట్లను మానసిక ఆరోగ్యానికి కేటాయించిందని పేర్కొన్నారు. బెంగుళూరులోని నిమ్ హాన్స్ స్థాయిలో విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను తీర్చిదిద్ది, త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి అధ్యక్షతన నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, మానసిక వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని తెలిపారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని ధర్మవరం పట్టు శాలువతో సత్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ తాను రచించిన సత్యకాలం పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఇండ్లాస్ హాస్పిటల్స్ ఎం.ఫిల్ క్లినికల్ సైకాలజీ, ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ క్లినికల్ సైకాలజీ కోర్సులకు సంబంధించిన బ్రోచర్లను గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, ఇండ్లాస్ హాస్పిటల్స్, క్లినికల్ సైకాలజీ విభాగం డైరెక్టర్లు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ విశాల్ ఇండ్ల మాట్లాడుతూ మానసిక వైద్యాన్ని ప్రజలందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్నామని, ఆ క్రమంలోనే సమాజానికి మరింత మంది మానసిక వైద్య నిపుణులను అందించే లక్ష్యంతో నూతన కోర్సులను ఆవిష్కరించామని తెలిపారు.

# పేదలకు గృహవసతి కల్పించడంలో దేశానికే తెలంగాణ తలమానికం

**హైదరాబాద్ జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా నిలిచేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వంకూడా 5లక్షల రూపాయిలతో ఇండ్లను నిర్మించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. పేదవాడికి మరింత చేయూత ఇవ్వాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై సోమవారం నాడు మంత్రి అధికారులతో సమీక్షించారు.


**పాస్‌పోర్టు పోయినది**

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, మాచవరం, ప్రగతి నికేతన్ వీధి, డోరు నెం.32-35-10/9 కాపురస్తుడు కొలకలేటి వెంకట రామాంజనేయులు గారి కుమారుడు కొలకలేటి ఉదయభాస్కర్ అను నేను హైదరాబాద్‌లో ది.09-03-1993న జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.ఎన్905385 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌తో ఉన్నటువంటి ఫైల్, ఇంటి సామానులను మాచవరంలో ఉన్న ఇంటి నుండి పక్కరోడ్డులోని ఆంధ్రాబ్యాంకు వీధి చిరునామా ఇంటికి మారే సందర్భములో పోయినవి. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పానుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 6305609101

# చేనేత కులాలకు సముచిత సామాజిక న్యాయం చేయాలి

**ప్రభుత్వానికి అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం నేతల విజ్ఞప్తి**



**విజయవాడ : జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**6 శాతం పైగా వున్న చేనేత కులాల అభివృద్ధికి ప్రభుత్వం ముందడుగు వెయ్యాలని అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ సత్యనారాయణ, సూరేపల్లి రవికుమార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం గాంధీనగర్ లోని బ్రాంచి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ– ఆంధ్ర ప్రదేశ్ లో ఆర్థికంగా వెనుకబడిన చేనేత కులాలను ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలిచ్చి ఆదుకోవాలన్నారు. అలాగే పద్మశాలి కార్పొరేషన్కి తగనన్ని నిధులు మంజూరు చేయాలని, దాంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరించే విధంగా కఠినంగా అమలు చేయాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి సూరేపల్లి రవికుమార్ మాట్లాడుతూ– చేనేత కులాల వారు ఆర్థిక వెనుకబాటుతనం వల్ల ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనే పరిస్థితులు లేనందున వారికి ప్రభుత్వం నామినేటెడ్ పదవులు, శాసనమండలి, రాజ్యసభల్లోనూ, కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు చెందిన పద్మశాలి, ఇతర చేనేత కులాల వారికి అవకాశం కల్పించి సముచిత సామాజిక న్యాయం చేయాల్సిందిగా కోరారు. అమరావతి మరియు సింహాచలం దేవస్థానాలలో పద్మశాలి అన్నసత్రాలకు స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కలిమిశ్రీ, చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కి బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ - 2025 అవార్డు..



**హైదరాబాద్: జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో అనేక మంది ప్రజలకు అవగాహన సదస్సులు పెట్టి, విద్యార్థి ఉద్యమాలకు సామాజిక ఉద్యమాలకు, విద్యార్థులు అభ్యున్నతి కోసం పాటుపడిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కి సోషల్ సర్వీస్ విభాగంలో బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ – 2025 అవార్డ్ వచ్చింది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ గత కొన్ని నెలలుగా సామాజిక కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తుంది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో హానర్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ చేసిన సంఘ సేవ, సామాజిక సేవలను గుర్తించిన స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో హానర్ విశ్లేషించి గౌరవప్రదంగా బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ – 2025 అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో ఆడిటోరియంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులకు బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ – 2025 అవార్డు అందించారు. సామాజిక సేవలో ఎప్పుడు ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విద్యార్థులకు విద్య పరంగా, ప్రజలకు, మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆర్గనైజేషన్ మొదలు చేసి ఏడు నెలల్లోనే ఈ అవార్డు పొందడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి అవార్డులు మరెన్నో రావాలని అన్నారు. ఈ అవార్డు పొందడంపట్ల సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు,అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, మేడ్చల్ కన్వీనర్ రామక్రిష్ణ, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలనపై ఇంటింటా ప్రచారం

**పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి**

**కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం గారు పిలుపు**



**రామచంద్రపురం, జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు నినాదంతో పార్టీ శ్రేణులు ఇంటింటా విస్తృత ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమం ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం గారు పిలుపునిచ్చారు. సోమవారం రామచంద్రపురం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన రామచంద్రపురం రూరల్ మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు కూటమి సుపరిపాలన ప్రజలకు అర్థమయ్యేలా వివరించేందుకు పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని అన్నారు. ఏడాది పాలనలో సాధించిన విజయాలు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఇంటింటా వివరించేందుకు డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టి, మై టిడిపి యాప్ ను ప్రజలకు పరిచయం చేస్తామన్నారు. ఇప్పటికే యాప్ ను ఉపయోగించే విధానాన్ని అమలాపురం పార్లమెంటు కన్వీనర్ పలివెల ప్రకాష్ శిక్షణ ఇచ్చారన్నారు. ఏడాదిలోపే 90 శాతం పైగా హామీలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందామన్నారు. రామచంద్రపురం నియోజవర్గ ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, మండల ఎన్నికల పరిశీలకులు కొప్పిశెట్టి మాధవరావు లు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పట్టణ, గ్రామ కమిటీలు విజయవంతంగా నియమించడం జరిగిందని, జూలై 2 నుంచి జరిగే ఇంటింటా ప్రచార కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వీరభద్ర రావు, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంకే సాంబశివరావు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత రామచంద్రపురం రూరల్ మండల ఎన్నికల పరిశీలకులు కొప్పిశెట్టి మాధవరావు, వాసంశెట్టి సత్యం, కాకినాడ రామారావు, ఇతర నాయకుల సమక్షంలో రూరల్ మండల అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనుబాబుతో పాటు, 25 గ్రామ కమిటీలు, 14 యూనిట్లు, 79 బూతులు, 6 క్లస్టర్ ను సభలో ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీలను పలువురు అర్షద్వానాల మధ్య అభినందనలు తెలిపారు.

## రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన..... ఎమ్మెల్యే బోడె



**కంకిపాడు జూన్ 30 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండలంలోని పునాదిపాడు సర్వీస్ రోడ్డు వద్ద కేసరపల్లి నుంచి పునాదిపాడు వరకు చేపట్టబోయే రోడ్డు మరమ్మత్తు పనులను పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడే ప్రసాద్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పాలనలో రోడ్లు వేయడానికి నిధులు కేటాయించకుండా గాలికి వదిలేసారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పల్లె పండగ కార్యక్రమంతో దశల వారీగా రోడ్ల అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రమాదాలకు నిలియంగా మారిన పునాదిపాడు సర్వీసు రోడ్డు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెర్సు రాజ్యలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అనే ధనయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కళ్యాణి, కూటమి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు నియోజకవర్గంలో ఏకగ్రీవమైన మండల పార్టీ అధ్యక్షులు.



**నూజివీడు: జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు నియోజకవర్గంలోని నూజివీడు పట్టణంతో పాటు నూజివీడు, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి మండలాలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్నికల అబ్జర్వర్లుగా బొప్పన సుధాకర్, చింతల వాసు, లావేటి శ్రీనివాసరావు, పిజేఎస్ మాల్యాద్రి వ్యవహరించారు. వారి పర్యవేక్షణలో నూజివీడు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజా ప్రతినిధులు హాజరు కాగా, నూజివీడు పట్టణ పార్టీ అధ్యక్షులుగా మల్లిశెట్టి జగదీష్, నూజివీడు మండలం అధ్యక్షులుగా యనమదల వాసు, ముసునూరు మండలం అధ్యక్షులుగా గద్దె రఘుబాబు, ఆగిరిపల్లి మండల పార్టీ అధ్యక్షులుగా నక్కనబోయిన వేణు, చాట్రాయి మండల పార్టీ అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సంక్షేమానికి, ప్రభుత్వ పథకాలు పేదలకు చేరువయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి సేవలు అందించేందుకు తమను ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు మంత్రి పార్థసారథి కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టిడిపి కార్యాలయం నుండి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, పోతురెడ్డిపల్లి అడ్డరోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య**



**తొర్రూర్ జూన్ 30(వార్తా ప్రభ)**తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు తాళ్ల మల్లయ్య అన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో, అమరవీరుల స్థూపం వద్ద, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు, శాంతియుత దీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మలుదశ ఉద్యమంలో నీళ్ల నిధులు నియామకాలు అంటూ సాగిన పోరాటంలో అనేక మంది ఉద్యమకారులు బలిదానాలు పోరాటాలు చేయడం మూలంగానే తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 14 సంవత్సరాలు పోరాటం చేసిన ఉద్యమకారులను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి ఉద్యమకాలను సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా దోపిడికి గురిచేసిందన్నారు. అనంతరం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని గుర్తించి పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు మండల కేంద్రాలలో 240 గజాల జాగను నెలకు 25 వేల పెన్షన్ను అందిస్తామని ఎన్నికల్లో ప్రచారం చేసిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయక కాలయాపన చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పందించి తెలంగాణ మలిదశ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యమకారులకు న్యాయం చేకూర్చాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ఉద్యమకారుల యొక్క సత్తా ఏంటో స్థానిక ఎన్నికల్లో రుచి చూడాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధ్యక్షులు, అనపురం వెంకన్న గౌడ్ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి నరసింహారెడ్డి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, నాయకులు వేల్పుల వెంకన్న విద్యాసాగర్, దామోదర్ సురేష్ వేల్పుల అశోక్ రెడ్యా నాయక్ ఎం వెంకన్న దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులు దూర భారంతో కష్టాలు పడుతున్నారు.

**కలెక్టర్ కు వివరిస్తున్న ఎంపీపీ రామిశెట్టి.**

**అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు చర్యలు తీసుకోండి ఎంపీపీ.**



**ముదినేపల్లి జూన్ 30 (వార్తా ప్రభ)**ఈ ఉదయం ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశం మందిరంలో కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం లోని..యుపి పాఠశాలలు డీ గ్రేడ్ చేయడంతో పేద విద్యార్థులు దూరభారంతో వారి కష్టాలను, కలెక్టర్ కె.వెట్రిసెల్వి కి తెలుపుతున్న. ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ, జడ్పిటిసి ఈడే వెంకటేశరమ్మ,నూతన బడుల వ్యవస్థలో పాఠశాలల విలీనంతో విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు అని. మండలంలో 11 యుపి పాఠశాలలకు రెండు హైస్కూళ్లుగా అప్గ్రేడ్ చేసి తొమ్మిది యుపి పాఠశాలలను దూరంలో ఉన్న హైస్కూళ్లల్లో విలీనం చేశారు. అని దీంతో ఆ పాఠశాలల్లో విద్యార్థులు చాలా దూరంలో ఉన్న హై స్కూళ్లకు వెళ్లి చదువుకోవాలంటే చాలా కష్టాలు పడాల్సి వస్తుంది.అన్నారు.. కనీసం మండల పరిషత్ అధ్యక్షులు కి కానీ జడ్పిటిసి గాని కనీస సమాచారం, ప్రోటోకాల్ అధికారులు పాటించడం లేదు అని. తక్షణమే చర్యలు తీసుకోవాలని, పిర్యాదు చేసారు అలాగే మండలంలోని యుపి పాఠశాలలన్నీ బేసిక్ ఎ ప్రైమరీ పాఠశాలలుగా మారి 6, 7, 8 తరగతులు రద్దు కావడంతో ఆ పాఠశాలల విద్యార్థులు 5, 7, 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైస్కూల్స్కు వెళ్లి చదువుకోవాలంటే చాలా అవస్థలు పడాల్సి వస్తుంది. మండలంలో చేవూరు, కాకరవాడ, కోడూరు, దాకరం, చినకామనపూడి, కొరగుంటపాలెం, వణుదుర్రు, దేవపూడి, వాడవల్లి యుపి పాఠశాలలు డీ గ్రేడ్ రావడంతో ఆయా పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదు తరగతులు మాత్రమే ఉన్నాయి. ఇప్పటివరకు పాఠశాలల్లో 6, 7, 8 తరగతులు చదివిన విద్యార్థులు దూరంలో ఉన్న ప్రభుత్వ ఎ హైస్కూళ్లు, ప్రయివేట్ పాఠశాలల్లో పై తరగతుల్లో చేరేందుకు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. పై తొమ్మిది యుపి పాఠశాలలకు చెందిన 179 మంది విద్యార్థులు దూర ప్రాంతాల్లో ఉన్న హై స్కూళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి కోడూరు, కొరగుంటపాలెం, దేవపూడి, ఏర్పడింది. ముఖ్యంగా వణుదుర్రు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పై నాలుగు పాఠశాలల విద్యార్థులు 6, 8, 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న హై స్కూళ్లకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం అడ్డగోలు నిబంధనల పేరుతో పాఠశాలలను విలీనం చేయడంతో పేద విద్యార్థులకు దూరాభారం ఎ పెరిగి కష్టాలు మొదలయ్యాయి. ఇలా మండలంలోని అన్ని యుపి స్కూళ్లను హైస్కూల్లో విలీనం చేయడంతో పేద విద్యార్థులు దూరభారంతో కష్టాలు పడుతున్నారు. అధికారులకు విచారణ చేసి పాఠశాలలు కొనసాగించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమం లొ రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, రాష్ట్ర హౌసింగ్ బోర్డు మాజీ డైరెక్టర్ గంటా సంధ్య సీనియర్ నాయకులు ఈడే వెంకటేశ్వరావు,మరియు రద్దయిన అన్నిపాఠశాలల పరిధిలో ని గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ వెటరన్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గం



**విజయవాడ, జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏపీ వెటరన్ జర్నలిస్ట్ యూనియన్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తిరుపతికి చెందిన టి.జనార్దన్ అధ్యక్షులుగా గుంటూరుకు చెందిన చంద్రశేఖర్ జనరల్ సెక్రటరీ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తిరుపతికి చెందిన నరేంద్రరెడ్డి,అమరావతికి చెందిన జి.రామారావు,అనంతపురానికి చెందిన ఆజాద్, విజయవాడకు చెందిన కె.వెంకటరత్నం ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా అనంతపురానికి చెందిన వి.చంద్రశేఖర్ ,విజయవాడకు చెందిన స్వాతి ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా పట్నాయక్(శ్రీకాకుళం),జియన్ రావు(అమలాపురం) ,ఎల్ ప్రసాద్(గుడివాడ),గణపతిరావ ు(విజయవాడ), జయరామిరెడి(సత్యసాయి జిల్లా),శివరాంజనేయులు (అనంతపురం),తిమ్మప్ప (సత్యసాయి జిల్లా),మారుతీ మోహన్(అనంతపురం),సిహెచ్ వీఎన్ శర్మ( విజయవాడ),వేగి రామచంద్రరావు(విశాఖ) కోశాధికారిగా యం.వీ.రామారావు ఎన్నికయ్యారు.

# పదవి విరమణ చేసిన ఉపాధ్యాయునికి సన్మానం



**గిద్దలూరు, జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గిద్దలూరు మండలంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల, నరవ బైనపల్లిలో పని చేయుచు నేడు పదవి విరమణ పొందిన కేతనబోయిన రామాంజనేయులు ని గిద్దలూరు పట్టణంలోని వారి స్వగృహంలో టిడిపి సీనియర్ నాయకులు ఓ. వెంకటయ్య, గిద్దలూరు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు బాల ఈశ్వరయ్య , రెండో వార్డ్ కౌన్సిలర్ చంద్రశేఖర్ యాదవ్ , వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్ , టిడిపి నాయకులు మహానంది మరియు సంపత్ కుమార్ రెడ్డి దుశ్శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మీకు కళ్లు కనిపించడం లేదా?

**రేవంత్ ప్రభుత్వంపై ఈటల ఫైర్**

**జవహర్‌నగర్‌లో ఇళ్ల కూల్చివేతలపై ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం**

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల జీవితాలతో ఆడుకుంటోందని తీవ్ర విమర్శలు**

**బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ నేతల కబ్జాలను కాపాడుతున్నారని ఆరోపణ**





**జవహర్ నగర్, జూన్ 30: (వార్తా ప్రభ)**నగరంలో 'హైడ్రా' పేరుతో ప్రభుత్వం చేపడుతున్న ఇళ్ల కూల్చివేతలు తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ కూల్చివేతలపై మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఈరోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జవహర్‌నగర్‌లో పర్యటించిన ఆయన, పేద ప్రజల ఇళ్లను కూల్చివేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.జవహర్‌నగర్‌లో బాధితులతో మాట్లాడిన అనంతరం ఈటల మీడియాతో మాట్లాడుతూ.. 30, 60 గజాల స్థలంలో ఇల్లు కట్టుకునేవాడు ధనవంతుడా లేక నిరుపేదో ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. "చిన్న స్థలాల్లో గూడు కట్టుకుంటున్న వారిపై మీ ప్రతాపం చూపించడం సిగ్గుచేటు. మురు?ల్లారా.. మీకు కళ్లు కనబడటం లేదా?" అంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. పేదల బతుకుల్లో మట్టి కొట్టడం ద్వారా ప్రభుత్వానికి ఏం లభిస్తుందని ఆయన నిలదీశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలపై ఈటల సంచలన ఆరోపణలు చేశారు. బంజారాహిల్స్ వంటి ఖరీదైన ప్రాంతాల్లో ఎకరాకు రూ. 50 కోట్ల నుంచి రూ. 100 కోట్లు విలువ చేసే భూములను కాంగ్రెస్ నాయకులు కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. ఆ అక్రమ కట్టడాలను, కబ్జాలను క్రమబద్ధీకరించేందుకే జీవో నెం.58, 59 తీసుకొచ్చారని ఆయన ధ్వజమెత్తారు. ఒకవైపు బడా నేతల కబ్జాలను కాపాడుతూ, మరోవైపు పూరి గుడిసెలను కూల్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.లంచాలు ఇవ్వని కారణంగానే అధికారులు గద్దల్లా వాలిపోయి పేదల ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడుతోందని, వారి ఉసురు కచ్చితంగా తగులుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి పిచ్చి వేషాలు మానుకోవాలని, నిరుపేదల విషయంలో తన వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న దాసరి రాహుల్ ప్రదీప్



**కూకట్ పల్లి జూన్ 30(వార్తాప్రభ):**ఆంధ్రప్రభ తెలుగు దినపత్రిక కూకట్ పల్లి జోన్ ఇంచార్జ్ దాసరి రాహుల్ ప్రదీప్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది. వారితో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకుని దాసరి రాహుల్ ప్రదీప్ కి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ తల్లిదండ్రులైన దాసరి శ్రీనివాస్ రావు మైనేని ప్రసన్న గారి జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలను చేస్తూ యువతకు మార్గదర్శిగా నిలుస్తూ ఎన్నో సేవ కార్యక్రమాలను చేస్త, అన్నా అంటే నేనున్నానని ప్రతి ఒక్కరికి చేదోడు వాదోడుగా ఉంటారని రాహుల్ ప్రదీప్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ, ఆ ఏడుకొండల స్వామి కృపాకటాక్షాలు వారిపై వారి కుటుంబానిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

## నిమ్రా ఫార్మసీ కళాశాలలో స్టార్టప్ ఐడియా ఎగ్జిబిషన్



**ఇబ్రహీంపట్నం, జూన్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):** విద్యార్థి దశలో సృజనాత్మకతతో ఆలోచించే చిన్న ఆలోచనలే భవిష్యత్తులో పెద్ద విజయాలకు పునాదులు అని తెలిపారు నిమ్రా విద్యాసంస్థల అక్కడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైనా నారాయణమూర్తి. స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో సోమవారం నాడు స్టార్టప్ ఐడియా ఎగ్జిబిషన్ నిర్వహించారు. నిమ్రా ఫార్మసీ కళాశాల ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సృజనాత్మక ను అద్దం పట్టే విధంగా నూతన ఆలోచనలు ఆవిష్కరణలు ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు, ఔషధా నమూనాలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశలో చిన్న చిన్న ఆలోచనలే పెద్ద విజయాలకు పునాదులని, విద్యార్థుల ప్రదర్శించిన ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జనార్ధన్, డిప్యూటీ డైరెక్టర్ గులాం గౌస్, అబ్దుల్ బాజీ, మోహన్ కృష్ణ మోహన్ కృష్ణ , అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేస్తున్న మున్సిపల్ ఉద్యోగి పామర్తి కి ఘన సన్మానం



**పెడన జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన పురపాలక సంఘంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ సోమవారం పదవి విరమణ చేయుచున్న పామర్తి వెంకటేశ్వరరావు సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా పామర్తిని పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పెడన పురపాలక సంఘ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ వైస్ చైర్ చైర్మన్లు మొహమ్మద్ ఖాజా బైలపాటి జ్యోతి సీనియర్ కౌన్సిలర్స్ కటకం ప్రసాద్ గరికిముక్కు సుభాష్ చంద్ర బాబు పిచ్చిక నాగ సతీష్ బాబు బళ్ల జ్యోత్స్న రాణి గంగయ్య తహేరున్నిస్సా అబ్దుల్ ఖయ్యూం (బాబూలాల్) మట్టా శివపావని తిప్పా లక్ష్మి నరసమ్మ అప్సర్ జహా కోమట్ల సుమప్రియ అనిల్ కుమార్ సిరివెళ్ల జయేశ్ కొసనం కరుణ కుమారి మెట్ల సుబ్రహ్మణ్యం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర రెడ్డి మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కౌలు రైతు కార్డులు రెన్యూవల్ మరియు కొత్తవాటికి కోసం దరఖాస్తు చేసుకోవాలి-తాసిల్దార్

**జగ్గయ్యపేట జూన్ 30 (వార్తప్రభ)** మండలంలోని కౌలు రైతు కార్డులు మంజూరుకు గతంలో మీరు తీసుకున్న కౌలు రైతు కార్డులను ఈ సంవత్సరం రెన్యువల్ చేసుకోవలేను నని జగ్గయ్యపేట మండల తహశీల్దార్ కోరారు. రెన్యువల్ చేసుకొనుటకు పాత కౌలు రైతు కార్డు జిరాక్స్, భూయజమాని అంగీకార పత్రం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, కౌలు రైతు ఆధార్ కార్డు కావాలని తెలిపారు. మరియు ఈ సంవత్సరం కొత్తగా భూమిని కౌలుకు చేస్తున్న రైతులు కౌలు రైతు కార్డులను మీ గ్రామ రెవెన్యూ అధికారి/వీఆర్వోను సంప్రదించి కౌలు రైతు కార్డులు పొందవలసిందిగా తెలియజేశారు. కొత్త కౌలు రైతు కార్డులు కోసం రైతు ఫోటో, ఫోన్ నెంబర్, భూయజమాని అంగీకార పత్రం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, కౌలు రైతు ఆధార్ కార్డు, తో సంప్రదించాలని. కౌలు రైతు కార్డుల మంజూరుకు గడువు ముగుస్తున్నందున ఈ అవకాశమును జగ్గయ్యపేట మండల రెవెన్యూ పరిధిలో కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది కోరారు.

## మొక్కలు నాటుదాం వాటిని పరిరక్షిద్దాం

**విద్యుత్ శాఖ ఉయ్యూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణ నాయక్**



**కోడూరు, జూన్ 30 (వార్తా ప్రభ) :** ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటుదామని నాటిన మొక్కలను పరిరక్షిద్దామని ఉయ్యూరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి కృష్ణ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కోడూరు, మందపాకల విద్యుత్ సబ్‌స్టేషన్ లను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. సబ్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్ ల వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ విద్యుత్ శాఖ ఏడిఏ నడకుదుటి సుబ్రహ్మణ్యం, ఏఈ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

**విశాఖపట్నం,జూన్ 30 (వార్తా ప్రభ)** బంగాళాఖాతం లో అల్పపీడనం ఏర్పడింది. ఇది రాబోయే రెండు రోజుల్లో ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్, జార్ఖండ్ వైపు ప్రయాణించే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. దక్షిణ రాజస్థాన్, ఉత్తర గుజరాత్ మీదుగా ఉన్న ఉపరితల ఆవ ర్తనం నుంచి బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడనం వరకు ద్రోణి కొనసాగుతోం దని వివరించింది

# 4000 కవితలు వ్రాసిన పోలయ్య కవి కి "ఒకే రోజు రెండు" సన్మానాలు





**హైదరాబాద్, జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిన్న ఆదివారం జరిగిన రెండు "పుస్తకావిష్కరణ" సభలకు కళారత్నడాక్టర్ బిక్కికృష్ణ అధ్యక్షత వహించగా కవి సమ్మేళనాలకు డాక్టర్ రాధ కుసుమ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఉదయం విమల సాహితీ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు డాక్టర్ జల్దీ విద్యాధర్ వ్రాసిన "విహంగ వీక్షణం" వ్యాస సంపుటిని ముఖ్య అతిథి పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్ ఆవిష్కరించారు...ఈ సభలో కవి సమ్మేళనంలో పోలయ్య కవి కూకట్లపల్లి పాల్గొని..."ఎగరలేని పక్షి...ఎదగలేని మొక్క"...అను శీర్షికతో కవితా గానం చేశారు. సాయంకాలం...విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్ మరియు భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గజల్ రచయిత్రి విజయలక్ష్మి పండిట్ వ్రాసిన "హిందీ గజల్ అనువాద పుస్తకాన్ని" ముఖ్యఅతిథి పూర్వ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ఎం. నరసింహప్ప ఆవిష్కరించారు. ఈ సభలో కవి సమ్మేళనంలో పోలయ్య కవి కూకట్లపల్లి పాల్గొని"అందమెక్కడున్నది" ?శీర్షికతో "అన్న నందమూరి" పై కవితాగానం చేసి అందరినీ అలరించారుఈ రెండు సభల్లో అనేక మంది కవులను కవయిత్రులను సామాజిక కార్యకర్తలను కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలయ్య కవి కూకట్లపల్లి మాట్లాడుతూ ఈ రెండు సభల్లో తాను "కవితా గానం" చేసినందుకు, దాదాపుగా4000 లకు పైగా కవితలు వ్రాసినందుకుగుర్తింపుగా కళారత్న డాక్టర్ బిక్కికృష్ణ,డాక్టర్ జల్దీ విద్యాధర్,ఎం. నరసింహప్ప,డాక్టర్ విజయలక్ష్మి పండిట్,డాక్టర్ మునగా రామ్మోహన్ రావు,మువ్వా శ్రీనివాసరావు తదితర సాహితీమూర్తులు పోలయ్య కవి కూకట్లపల్లిని ఘనంగా సత్కరించారు. అందుకు ప్రతి ఒక్కరికీ పోలయ్య కవి కూకట్లపల్లి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రెండు సభలకు భగీరథ,మౌనశ్రీ మల్లిక్,సురారంశంకరం,వెంకటదాసు,సరికొండ నరసింహ రాజు, శైలజా మిత్ర,కవులు కవయిత్రులు విమల, సాహితీ సమితి సభ్యులు హాజరయ్యారు. మధ్యాహ్నం డా.జల్దీ విద్యాధర్ "కమ్మని విందును" ఏర్పాటు చేశారు. ఈ రెండు సాహితీ సభలు కవులకు మరిచిపోలేని ఒక తీపిజ్ఞాపకమే.

# నాలానిర్మాణం పనులతో పాటు నూతన అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు చర్యలు చేపట్టి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ జోన్ 30 (వార్తాప్రభ) : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమవారం 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ రామిరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ లలో వివిధ విభాగాల అధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా సుచిత్ర, అల్వాల్, బ్యాంక్ కాలనీ వంటి ప్రాంత వాసులు త్వరగా వారి గమ్యస్థానాలను చేరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఐడిపిఎల్ నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ ల మీదుగా ఉన్న రోడ్డుపై ఉదయం, సాయంత్రం వేళల్లో అధిక సంఖ్యలో వాహనాలు తిరగడం వల్ల తీవ్ర రద్దీగా మారుతుందని, పోటీ పరీక్షల సమయాల్లో అయితే ఇది మరింత రద్దీగా మారుతుందని తద్వారా పిల్లలు, కాలనీలలోని వయోవృద్ధులు ఆ రోడ్డులో నడవలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యను తగ్గించేందుకు ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణము చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యే ని కోరారు. అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్, రాంరెడ్డి నగర్ లలో నెలకొని ఉన్న కల్వర్టు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణం, విస్తరణ, 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు, మసీదు నుండి భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టడం వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణంతోపాటు, నాలా బ్రిడ్జి పనులను, రామిరెడ్డి నగర్ లో నూతన కల్వర్టు నిర్మాణము, భూగర్భ డ్రైనేజీ పనులను, ప్రధాన రహదారిని 100 ఫీట్లకు విస్తరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గతంలో 2020వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వము గెజిట్ ద్వారా దిల్ కుష్ నగర్ నుంచి పాపయ్య యాదవ్ నగర్ వరకు చేపట్టడం జరిగిందని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించామని, ఈ ఐడిపిఎల్ మెయిన్ రోడ్డు నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ నగర్ లకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపడితే ట్రాఫిక్ సమస్యను మరింత పరిష్కరించవచ్చని అన్నారు. అనంతరం స్థానిక హనుమాన్ దేవాలయం నందు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ పాపమ్మ, ఏఈ అనురాగ్, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సురేందర్ రెడ్డి, బొంబాయి శ్రీను, నార్లగంటి బాలయ్య, నార్లకంటి రమేష్, రమణారెడ్డి, రామిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదవ రెడ్డి, ఉపాధ్యక్షులు హీరాలాల్ భాటి, పాపిరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, జయేంద్ర గౌడ్, సత్యనారాయణ, పాపయ్య యాదవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భవ్ నారాయణ, సాయి బాబు, నరసింహ రెడ్డి, పీసీ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన ఎంట్రన్స్ లో దేవరపల్లి మోక్షజ్ఞ అక్షిత్ కు నాలుగో ర్యాంకు.



**నూజివీడు:జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్, భారత ప్రభుత్వంచే మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎంట్రన్స్ టెస్ట్ లో ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామానికి చెందిన దేవరపల్లి మోక్షజ్ఞ అక్షిత్ కు నాలుగో ర్యాంకు లభించింది. మోక్షజ్ఞ అక్షిత్ విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. 9వ తరగతి ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన ఎంట్రన్స్ లో సుమారు 1లక్ష 70 వేలకు మంది పైగా హాజరయ్యారు. మోక్షజ్ఞ అక్షిత్ అద్భుత ప్రతిభ చూపి ఆల్ ఇండియా నాలుగవ ర్యాంకు సాధించాడు. మోక్షజ్ఞ అక్షిత్ తండ్రి దేవరపల్లి సురేష్ కాట్రేనిపాడు గ్రామంలో తనకున్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తూ, మోక్షజ్ఞ అక్షిత్ ను చదివించడం గమనార్హం.

## నేట్నించి ఉచిత దంత వైద్య శిబిరం



**గుడ్లవల్లేరు:జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా గుడ్లవల్లేరు మండలం సింగలూరు భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జూలై ఒకటో తేదీ నుంచి 2వరకు అత్యంత విలువైన రిమూవబుల్ కంప్లీట్ డెంచర్(తీసి పెట్టుకునే పూర్తి పళ్ల సెట్) ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా సింగలూరు బండారు బ్రహ్మారావు, సీతామహాలక్ష్మి మెమోరియల్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో వైద్యం పొందే ఆసక్తి గలవారు 98496 74267నెంబర్‌కు ఫోన్ చేయగలరని డాక్టర్ బండారు కోరారు.

## రూ.15 కోట్లతో జల వనరుల శాఖలో అభివృద్ధి పనులు.

***దివిసీమకు సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.***



**మోపిదేవి: అవనిగడ్డ: జూన్ 30(వార్తాప్రభ ప్రతినిధి)** ఏడాదిలోనే రూ.15 కోట్లతో జల వనరుల శాఖలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పులిగడ్డ ఆక్విడెక్టు ద్వారా దివిసీమకు సాగునీరు విడుదల చేశారు. మోపిదేవి వార్పులో ఎల్.ఎఫ్.ఆర్ వద్ద గేట్లకు పూజలు చేసి నీటిని విడుదల చేసి కృష్ణమ్మకు సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.డీ.ఏ ప్రభుత్వంలో నియోజకవర్గంలో జల వనరుల శాఖకు పునరుత్తేజం కలిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ రంగం అస్థవ్యస్తంగా మారిందన్నారు. వైసీపీ హయాంలో కనీసం లాకుల గేట్లు కూడా మార్చలేదని, పులిగడ్డ ఆక్విడెక్టు దయనీయ స్థితికి చేరుకుందన్నారు. చిల్లులు పడిన గేట్లు చూసి తాము ఉద్యమాలు చేసినా నాటి ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఎన్.డీ.ఏ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సహకారంతో నియోజకవర్గంలో ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేశామన్నారు. పులిగడ్డ ఆక్విడెక్టు రూ.కోటీ 30 లక్షలతో సమగ్ర అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి నాబార్డ్ ద్వారా రూ.36 కోట్లు మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వచ్చే వేసవి నాటికి అన్ని పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సముద్రపు, నది కరకట్టల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, చల్లపల్లి, నాగాయలంక డీసీ చైర్మన్లు నిడమానూరు దిలీప్ కుమార్, బండ్రెడ్డి మల్లికార్జునరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, ఇరిగేషన్ శాఖ ఈఈ రావెళ్ల రవికిరణ్, డీఈఈలు దాసరి గౌతమి, జే.బాబూ నాయక్ , నీటి సంఘాల అధ్యక్షులు, అధికారులు , పలువురు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బిజెపి పార్టీకి రాజీనామా



**హైదరాబాద్, జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజాస్వామ్యం లేని పార్టీలో తాను ఉండలేనని భారతీయ జనతా పార్టీకి టి.రాజాసింగ్ లోధ్ రాజీనామా చేసేసారు. హైదరాబాద్ లో గోషామహల్ ఎమ్మెల్యే ఆయన గతంలో ఎన్నికల సీట్ల కేటాయింపులోనూ ఆయన మాటలు నచ్చక పార్టీ సస్పెండ్ చేసింది. తిరిగి చేర్చుకుంది. ఆయన అదే పార్టీలో వున్నారో లేరో కానీ, మొత్తానికి ఇవాళ పార్టీ ఇచ్చిన నోటిఫికేషన్ మేరకు తెలంగాణ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి కార్యకర్తలతో వచ్చారు. పార్టీ నేతలు అడ్డుకున్నారు ఇదేం ప్రజాస్వామ్యం అంటూ ఆయన రాజీనామా లేఖ రాసి ప్రస్తుత అధ్యక్షులు కిషన్ రెడ్డికి పంపించారు. కార్యకర్తలు కదా అధ్యక్షులను ఎన్నుకునేది, అధిష్టానం ఎంపిక చేయడం ఏమిటి అంటూ ఆయన నిరసన తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ సలహాదారుగా దరువు అంజన్న నియామకం



**కుత్బుల్లాపూర్ జూన్ 30 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ మెంబర్ గా ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న భాషా సాంస్కృతిక, ఎక్సైజ్, టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు నియామక పత్రాలు అందజేశారు, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడిచే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ అభివృద్ధికై కృషి చేశారు. ఈ సందర్భంగా దరువు అంజన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తమకు అప్పగించిన ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని భుజాలపై వేసుకొని అమలుపరిచేలా కృషి చేస్తామని అన్నారు.

### మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో.. కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు





**కీసర, నాగారం, జూన్ 30:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధి రాంపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల షాపింగ్ కాంప్లెక్స్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పల్లపు యాదగిరి, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. పల్లపు యాదగిరి తో పాటు కమిటీ సభ్యులు సురేమాన్, యాదిరెడ్డి ,జయ, మధు, వెంకటేశ్వర్లు, లక్ష్మి, సలెమాన్ వెంకటేష్ ,వెంకటమ్మ ,రమేష్, మహేష్, రాజు, మోహన్, సోనీ, రజిత కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మేడ్చల్ నియోజవర్గం కి చెందిన చాలామంది స్వతహాగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగారం మున్సిపల్ 16వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, మాదిరెడ్డి రాజి రెడ్డి, డబల్ బెడ్ రూమ్ సొసైటీ సభ్యులు రాజ్ కుమార్, వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సెంటర్ లైటింగ్ పనుల పరిశీలన**

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

**కామారెడ్డి,జూన్ 30:(వార్తా ప్రభ)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని ఇలెగాం గ్రామంలో డోంగ్లి మండలానికి సంబంధించిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అందజేశారు. **సెంటర్ లైటింగ్ పనుల పరిశీలన** బిచ్కుంద మండల కేంద్రంలో జరుగుతున్న సెంటర్ లైటింగ్ పనుల పురోగతిని ఈరోజు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పరిశీలించారు.

# ఎడిటోరియల్

## ఏపీలో 50, తెలంగాణలో 34 పెరగనున్న అసెంబ్లీ స్థానాలు

దేశంలో పార్లమెంటు స్థానాలను పునర్విభజించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అసెంబ్లీ స్థానాలను పెంచనున్నారు. రాష్ట్ర విభజన తర్వాత అసెంబ్లీ స్థానాలను పెంచాలని అనుకున్నా, ఇంతకాలం ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఇప్పుడు దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ చేపట్టాలని నిర్ణయించడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి చెబుతున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియతో రెండు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 84 అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా, అదనంగా 50 పెరుగుతాయని చెబుతున్నారు. దీంతో ఏపీ అసెంబ్లీ స్థానాల సంఖ్య 225కు చేరనుంది. అదేవిధంగా తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 స్థానాలు 153కి పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఈ రాష్ట్రంలో కొత్తగా 34 అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. దేశంలో 2014 తర్వాత జనగణన జరగకపోవడంతో అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల పునర్విభజన జరగలేదు. తాజాగా జనగణనకు కేంద్రం సై అనడంతో అసెంబ్లీ స్థానాల పునర్విభజన ప్రక్రియకు అవాంతరం తొలగిపోయినట్లు భావిస్తున్నారు. 2026లో జనగణన, కులగణన చేపట్టాలని కేంద్రం భావిస్తోంది. దీంతో 2027లో డీలిమిటేషన్ చేపట్టి అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలను పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలను పెంచిన తర్వాతే 2029 ఎన్నికలకు వెళ్లాలనేది కేంద్ర ఆలోచనగా చెబుతున్నారు. వాస్తవానికి చాలా కాలంగా పార్లమెంటు స్థానాల పెంపు ప్రతిపాదన ఉంది. ప్రస్తుత జనాభా ఆధారంగా పార్లమెంటు స్థానాలను పెంచాలని కేంద్రానికి కొన్ని ప్రతిపాదనలు అందినట్లు చెబుతున్నారు. అయితే జనాభా ఆధారంగా పార్లమెంటు స్థానాలను పెంచితే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే వాదన తెరపైకి వచ్చింది. బిహార్, ఉత్తరప్రదేశ్ వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సీట్లు పెరుగుతాయని, ప్రాంతీయ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అయితే ఈ ప్రతిపాదనను కేంద్రం ఖండిస్తూ వస్తోంది. ఇంతవరకు జనాభాపై కచ్చితమైన లెక్కలు లేకపోవడంతో పార్లమెంటు స్థానాల పునర్విభజన సాధ్యం కాదని కేంద్రం స్పష్టం చేస్తూ వస్తోంది. మరోవైపు జనాభాతో ముడిపెట్టకుండా ప్రతి రాష్ట్రంలో కనీసం 20 శాతం స్థానాలు పెంచాలని కొత్త ప్రతిపాదన తెరపైకి వచ్చిందిఈ గందరగోళ పరిస్థితుల నడుమ కేంద్రం జనగణన చేపట్టాలని నిర్ణయించడంతో ఊహాగానాలకు తెరపడింది. జనగణన లెక్కలు తేలిన తర్వాత జనాభాపై స్పష్టత వస్తుంది. ఆ తర్వాత అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలను పెంచేందుకు ఎటువంటి అడ్డంకులు ఉండవని కేంద్రం భావిస్తోంది. మొత్తానికి పార్లమెంటు స్థానాలు పెంపు నిర్ణయంతో రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీల సంఖ్య పెరిగనుందని వార్తలు వస్తున్నాయి.

### ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దంపతులు.



**జగ్గయ్యపేట జూన్ 30 (వార్తప్రభ)** పట్టణంలోని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ బిల్డింగ్ లో ఆర్టీసీ కండక్టర్ తాళ్లూరి మేరీ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, శ్రీదేవి (అమ్మాజీ) దంపతులు పాల్గొని పదవీ విరమణ పొందిన మేరీ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. ఒక ఉద్యోగి జీవితంలో పదేళ్లు, ఇరవైయేళ్లు కాదు నాలుగు దశాబ్దాలు ప్రజాసేవలో గడపటం గొప్ప విషయం. మీరు చూపిన నిబద్ధత, కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలి. సేవను మనస్ఫూర్తిగా చేయగలిగితే, పదవికి మించిన సంతృప్తి దొరుకుతుంది. రిటైర్మెంట్ అనేది ఒక ముగింపు కాదు, కొత్త జీవనయానానికి ఆరంభం. మిమ్మల్ని కుటుంబం కోసం, సమాజం కోసం మళ్లీ కొత్త దృక్పథంతో చూడగల అవకాశం ఇది. ఈ కార్యక్రమంలో ఆర్ ట్రీసీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ప్రబోధం



సంకల్పం బలంగా
చిత్తశుద్ధి ఘనంగా
ఉంటేనే లక్ష్యము
అగును సునాయాసము
అహర్నిశలు సాధన
చేస్తే సత్ఫలితము
పెద్దవారి దీవెన
ఉంటే ప్రగతి సాధ్యము
కన్నోళ్ల బాటలో
సాగిపోతే క్షేమము
వారి ప్రేమ తోటలో
ఉండును ఆహ్లాదము
సత్యమున్న నోటిలో
తోడుండును దైవము
జలములున్న ఏటిలో
జాలువారు అందము

**గద్వాల సోమన్న,**
9966414580

# జర్నలిస్టులకు వైద్య పరీక్షలు,వారి పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పించాలి

***జర్నలిస్టు సంఘాల ప్రతినిధి బృందం కలెక్టర్ కు వినతి***

**విశాఖపట్నం, జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లోజర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలని, కార్పొరేట్ హాస్పిటళ్ల లో జర్నలిస్టులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరుతూ పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధి బృందం సోమవారం కలెక్టర్ డా. హరేంద్రియ ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో జర్నలిస్టుల సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. గతంలో మాదిరిగానే ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50%ఫీజు రాయితీ కల్పిస్తూ 2025- 26 సంవత్సరానికి ప్రొసీడింగ్స్ జారీ చేయాలని కోరారు. ఆయా పాఠశాలల్లో ఫీజులు అధికంగా ఉండటం వల్ల భారంగా మారిందని తెలిపారు. అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా అక్రిడేటెడ్ జర్నలిస్టులకు, వారి జీవిత భాగస్వామికి వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం కింద వైద్య పరీక్షలు నిర్వహించారని ఈ ఏడాది కూడా 2డిఇకో తో సహా అన్ని వైద్య పరీక్షలు అపోలో హాస్పిటల్ లో నిర్వహించి సహకరించాలని కోరారు. వైద్య పరీక్షలు సకాలంలో చేసుకోకపోవడం వల్ల పలువురు జర్నలిస్టులు ఇటీవల మృతి చెందారని ఆయన దృష్టికి తెచ్చారు. అక్రిడేషన్ లేని జర్నలిస్టులు కూడా కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు నిర్వహించి సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజురాయితీ కల్పిస్తామని, జర్నలిస్టులకు గతంలో మాదిరిగానే వైద్య



పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు కూడా వైద్య పరీక్షలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు కె. చంద్రమోహన్, ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె. కిరణ్ కుమార్,జాప్ ప్రధాన కార్యదర్శి కె.ఎం. కీర్తన్,ఏపీయూడబ్ల్యూజే గాజువాక యూనిట్ అధ్యక్షుడు కొయిలాడ పరశురామ్,ఏఎస్ ఎంఎన్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. కమల్ కుమార్, ఎం. శ్రీహరి, బి.ఏ. నాయుడు, పృధ్వీరాజ్,ఆర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగుకు సోలార్ విద్యుత్ ఎక్విప్మెంట్ వితరణ

**విజయవాడ పశ్చిమ జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఏలూరు రోడ్డులోని చల్లపల్లి బంగ్లా వద్దున్న ఐ ఎమ్ ఏ బిల్డింగుకు నగరంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ రసిక్ సంఘ్వీ,వారి కుటుంబసభ్యులు సోలార్ ఎక్విప్మెంట్ ను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ బోండా ఉమామహేశ్వరరావు పాల్గొని సోలార్ సిష్టంను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్పూర్తితో సౌరవిద్యుత్ వినియోగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాగాపెరిగిందని,సౌరవిద్యుత్ పై ప్రజలలో ఇంకా ఎక్కువ అవగాహన తీసుకుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇటువంటి ప్రయోజనకరమైన సౌరవిద్యుత్ సిస్టంను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగుకు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన డాక్టర్ రసిక్ సంఘ్వీ కుటుంబసభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా విచ్చేసిన ఐ.ఎం.ఎ.ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు డాక్టర్ నంద కిషోర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రతిఒక్కరికీ విద్యుత్ వినియోగం బాగా పెరిగిందని, దీనికి ప్రత్యామ్నాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సౌరవిద్యుత్ ని ప్రత్సహిస్తున్నాయని ప్రతిఒక్కరూ ఇటువంటి సౌరవిద్యుత్ పరికరాలను ఉపయోగించడంవల్ల విద్యుత్ డిస్కంలపై భారం తగ్గడమే కాక వినియోగదారులకు చాలా వరకూ డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. ఐ.ఎం.ఎ.మాజీ అధ్యక్షులు డాక్టర్ రసిక్ సంఘ్వీ మాట్లాడుతూ తన కుటుంబసభ్యుల సహకారంతో తనకు ఎంతో గుర్తింపు ఇచ్చిన తమ అసోసియేషన్ భవనానికి ఏదో ఒక మంచి చేయాలనే ఆలోచనతో ఇలా సౌరవిద్యుత్ సిస్టంను మా అమ్మగారు మాతృశ్రీ కంకుబాయి పేరు మీద ఏర్పాటు చేయించడం చాలా



ఆనందాన్నిస్తుందని ,ఇదేవిధంగా మరికొందరు ముందుకువచ్చి మరెన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలని చేపటాలని,తమ అసోసియేషన్ చేసే కార్యక్రమాలకు తాను ఎప్పుడూ సహకారం అందించడానికి ముందుంటానని తెలియచేశారు. ఇటువంటి మంచి సేవాకార్యక్రమాన్ని చేయటానికి తనకు అవకాశం కలుగజేసిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్, విజయవాడ శాఖ వారికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎం.ఎ.విజయవాడ శాఖ అధ్యక్షులు డాక్టర్ బి.హనుమయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి. సురేష్ కుమార్, కోశాధికారి డాక్టర్ ఎం.వి. సుబ్బారావు, డాక్టర్ సమరం, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ ఎస్.కేశవరావు బాబు, ఐ.ఎం.ఎ.ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బోస్, స్థానిక కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, డాక్టర్ శిరివెళ్ల కృష్ణమోహన్, డాక్టర్ మనోజ్, డాక్టర్ దుర్గారాణి ,లయన్. గోపీనాథ్, రాజు సోలంకి, ప్రీతమ్ సంఘ్వీ మరియు డాక్టర్ సంఘ్వీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీజన్ మొదలయ్యేలోగా సిసి వాల్ పనులు పూర్తి చేసాం

***పూడ్చిన 3 గండ్లు కలిపుతూ రూ.23 కోట్లతో సిసి వాల్ నిర్మాణం***

***బుడమేరు సీసీ వాల్ ను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు***



**ఇబ్రహీంపట్నం జూన్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):**యుద్ధ ప్రాతిపదిగిన పనులు ప్రారంభించి వర్షాకాలం సీజన్ వచ్చేసరికి బుడమేరు సిసి వాల్ నిర్మాణం పూర్తి చేయగలిగామని తెలిపారు నీటిపారుదుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. గుడిమేరుకు గండ్లు పడిన ప్రాంతంలో జరుగుతున్న రిటైనింగ్ వాల్ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు బుడమేరుకు పడిన గండ్లు ను యుద్ధ ప్రాతిపెరిగిన పూడిచామని, ఇప్పుడు పూడ్చిన 3 గండ్లు కలిపుతూ రూ. 23 కోట్లతో సిసి వాల్ నిర్మాణం పూర్తిందని తెలిపారు. అదేవిధంగా వెలగలేరు వద్ద రెగ్యులేటర్ గేట్లు మార్చి రూ. 1.8 కోట్లతో కొత్త గేట్లను అమర్చినట్లు తెలిపారు. బుడమేరు గట్టు పరిష్టత కోసం వెలగలేరు నుండి ఈలప్రోలు వరకు 7కిలో మీటర్ల పొడవున గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టామని,ఎనికేపాడు నుండి కొల్లేరు వరకు 57 కి.మీ పొడవున బుడమేరు డ్రైన్ పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు. కొల్లేరు నుండి ఉప్పుటేరు మీదుగా బుడమేరు డ్రైన్ నీరు సముద్రంలోకి పోయేలా 9కోట్లతో డీసిల్టింగ్ పనులు జరుగుతున్నాయని, ఎనికేపాడు యూటి సామర్ధ్యాన్ని 4వేల క్యూసెక్కుల నుండి 20వేల క్యూసెక్కులకు పెంచేలా ప్రతిపాదనలు చేశామని ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమంతగా ఉందని తెలిపారు.

# కోర్టుల తీర్పులను ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తూ చా తప్పకుండా అమలుకు చేయాలి

***నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నగరాజన్ పి ఎమ్ మోడీ, సి ఎమ్ చంద్రబాబు కి రాసిన లేఖలో విజ్ఞప్తి***






**విజయవాడ పశ్చిమ జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కోర్టులు ఇచ్చిన తీర్పులను ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తు. చ. తప్పకుండా అమలు చేయాలని నేటి గాంధీ ఆర్ అర్ గాంధీ నాగరాజన్ సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లకు వేర్వేరుగా పంపిన విజ్ఞప్తి లేఖల్లో పేర్కొన్నారు. 1948 జనవరి 30 న గాంధీ మహాత్ముడు ని గాడ్సే హత్య చేసిన రోజును విషాద దినంగా భావిస్తూ... ప్రతినెలా నేటి గాంధీ పలు రకాలుగా నిరసన వ్యక్తం చేయడం తెలిసిందే. జూన్ 30 న కూడా కళ్ళకు గంతలు కట్టుకొని తెనాలి ఆటో నగర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ నిరసన



ప్రదర్శనలు నిర్వహించారు. తాను పి ఎమ్,సి ఎమ్ లకు పోస్టు చేసిన లేఖల నఖలుని సబ్ కలెక్టర్ కి అందించారు. ప్రకాష్ సింగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్ సుప్రీంకోర్టు తీర్పు 2006 ను 100 శాతం అమలు పర్చాలని కోరుతూ నేటి గాంధీ. ఈ లేఖలు పంపారు. ఇది పోలీసు సంస్కరణలపై ఒక ఐ పి ఎస్ అధికారి ప్రకాష్ సింగ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం సంబంధించిన ఈ తీర్పులో పోలీసు వ్యవస్థలో స్వయం ప్రతిపత్తి, జవాబుదారీ తనం పెంచడానికి 7 ముఖ్యమైన ఆదేశాలు తో వెలువడిన తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమల్లోకి తేవాలని నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నగరాజన్ డిమాండ్ చేస్తున్నారు. తెనాలి టౌన్ లో తన ప్రచారం వాహనంపై నేటి గాంధీ ప్రజల్లో చైతన్యం తెచ్చే విధంగా ప్రసంగించారు. పోలీసు డిపార్ట్మెంట్ లో ఉన్నత పదవులు, వాటి నియామకాలు,పదోన్నతులు, బదిలీలు, తదితర అంశాలపై మార్గదర్శకంగా వుండే అంశంపై 2006 లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పక్కాగా అమలు చేయాలని ఆయన తన ప్రసంగంలో కోరారు. అలాగే పత్రికా స్వేచ్ఛను సవాల్ చేస్తున్నట్టుగా రాజకీయ పార్టీల నాయకులు, అనుచరులు పత్రికా కార్యాలయాలపై జరుపుతున్న దాడులు, విధ్వంస ధోరణిలను ఆయన ఖండించారు.

# మహిళ కార్యకర్తకు ఆర్థిక సాయం అందించిన బిజెపి నాయకులు

**ఇబ్రహీంపట్నం, జూన్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం కు చెందిన బిజెపి నాయకురాలు పచ్చిగోళ్ళ ఆనంద కీర్తి కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆమెను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు బిజెపి ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి రాము దంపతులు. వారి యోగక్షేమాలు ఆరా తీసి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి బిజెపి కార్యకర్తలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాధురి కృష్ణ కుమారి,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులోని సేలం లో ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ వింగును ప్రారంభించిన ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్






**విజయవాడ పశ్చిమ జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆర్యవైశ్యులు రాజకీయంగా పైకి రావాలి. భారతదేశంలోనే ఆర్యవైశ్యులకు అత్యున్నత స్థానం కల్పించిన నాయకుడు నారా చంద్రబాబునాయుడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పించిన ఘనత కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదే. రాబోయే రోజుల్లో పేద ఆర్యవైశ్యుల కోసం మరింత కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను దూండీ రాకేష్ తమిళనాడు లో ఎన్డీయే కూటమి పాలన ఘనతను చాటి చెప్పారు. రాబోయే తమిళనాడు ఎలక్షన్స్ లో ఆర్యవైశ్యులకు దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి. తమిళనాడులోని రాజకీయ పార్టీలు కూడా వారి మేనిఫెస్టోలో ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వాలని తమిళనాడు రాజకీయ పార్టీలకు దూండి రాకేష్ విజ్ఞప్తి చేశారు. పేద ఆర్యవైశ్యులు ఎక్కడున్న వారికి ఏ కష్టం ఉన్న నేను అండగా ఉంటానని దూండి రాకేష్ భరోసా ఇచ్చారు. తమిళనాడులోని ఆర్యవైశ్యుల కోసం కృషి చేస్తున్న అరవిందన్ ,వినోద్ కుమార్, కృష్ణమూర్తులను దూండి రాకేష్ అభినందించారు.

# మనశ్శాంతితో ఎక్కువ సేవలందించగలం.

***ఫోక్స్ కోర్టు జడ్జి శ్రీమతి భవానమ్మ***



**విజయవాడ, జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):**బెజవాడ బార్ అసోసియేషన్ లో ఏకం సంస్థ వారు ప్రీతా జీ చే సోమవారం "వన్నెస్ ఎక్స్పీరియన్స్" అనే మెడిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పోక్సో కోర్టు జడ్జి శ్రీమతి వి భవానమ్మ గారు మాట్లాడుతూ జడ్జి గా మేము కూడా చాలా ఒత్తిడికి గురవుతాము, ఇలాంటి మెడిటేషన్ చేయడం ద్వారా ఆరోగ్యాన్ని తిరిగి పొంది మనశ్శాంతి తో ఎక్కువగా మన సేవలను ప్రజలకు అందించవచ్చు అని చెప్పారు, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాషా మాట్లాడుతూ రోజువారీ పని ఒత్తిడి వలన చాలా మంది న్యాయవాదులు అనారోగ్యంపాలు అవుతున్నారని అదేవిధంగా జూన్ 26 న జెట్టిబోయిన రాజేష్ అనే సీనియర్ న్యాయవాది హాస్పిటల్ లో ఇంపేషెంట్ గా ట్రీట్మెంట్ తీసుకుంటూ కోర్టు లో కేసు వాయిదా ఉంది హాస్పిటల్ నుండి నేరుగా కోర్టు కేసు కు హాజరయ్యి ఒత్తిడితో చనిపోయారని, ఇదే సమయంలో ఆధ్యాత్మక గురువు శ్రీ ప్రీతా జీ మార్గంలో ఏకం సంస్థ బోధికురాలు ఆప్తీ జీ (మాధురి) మా బిబిఎ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం దైవిచ్చా అని అదే విధంగా ఎక్కువ శాతం న్యాయవాదులు హాజరై ఏకం వారి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ న్యాయవాది, బిబిఏ మాజీ అధ్యక్షులు వేముల హాజరతయ్య గుప్తా మాట్లాడుతూ మనిషి జీవనప్రక్రియలో వివిధ ఒత్తిడులను మానసికంగా కానీ శారీరకం కానీ కుటుంబపరంగా కానీ వృత్తి పరంగా కానీ ఏర్పడే ఒత్తిడులను దూరం చేసుకొని ప్రశాంతతను చేకూర్చుకోవాలంటే మనుషులకు ఏకాగ్రత అవసరమని, ఎప్పుడైతే అలజడులను తొలగించుకుంటారో ఆ జీవితం సుఖమయంగా ఉంటుందని జీవనకాలం ఆరోగ్యవంతంగా ఉంటుందని శ్లోకార్ధ సహితంగా తెలిపారు, ఈ కార్యక్రమానికి వైస్ ప్రెసిడెంట్ పిల్లా శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శి కుమారి అనురాధ మరియు గవర్నింగ్ బాడీ ఇంకా సీనియర్ అడ్వకేట్స్ పాల్గొన్నారు.

## నౌరోజీ స్మారక నాణెముల ప్రదర్శన



**పోడూరు:జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు పొందిన దాదాబాయ్ నౌరోజీ 98వ వర్ధంతి సందర్భంగా పోడూరు మండలం రావిగొప్పు స్కూల్ నందు సోమవారం ఘనంగా నిర్వహించారు. 2003లో నౌరోజీ స్మారకంగా భారత ప్రభుత్వం విడుదల చేసిన 5 రూపాయల నాణెములను చింతలగరువు స్కూల్ హెడ్మాస్టర్ కొల్లాబత్తుల సూర్య కుమార్ ప్రదర్శించి, నౌరోజీ క్లుప్త జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.

# అమరావతి లో పూలే అంబేద్కర్ ఉపాధి కేంద్రాల ఏర్పాటు కోసం 50 ఎకరాల భూమిని కేటాయించాలి

## రాష్ట్ర మంత్రులకు డా. పోతుల నాగరాజు వినతి



**అమరావతి, జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రులకు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, డా. పోతుల నాగరాజు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మంత్రులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పూలే అంబేద్కర్ ఉపాధి కేంద్రాల ఏర్పాటు కొరకు భూమిని కేటాయించాలని ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రములో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి యువతకు ఉపాధి అవకాశాల కోసం, మెరుగైన నైపుణ్యం పెంపుదల కోసం, నాణ్యమైన విద్య కోసం, మెరుగైన వైద్యం కోసం, ప్రకృతి వైద్యం కోసం, వివిధ సంస్థలకు రాజధాని ప్రాంతంలో ప్రభుత్వం ఆ సంస్థలకు నామినల్ ధర తో లీజు లేదా అప్పగించడము జరుగుతుందన్నారు. ఈ విధానంను స్వాగతించాలనీ, ఎందుకంటె రాష్ట్రములో పరిశ్రమలు ఏర్పాటు అయితే యువతకు ఉపాధి, ఉద్యోగాలు వస్తాయి, ఈ విధానం వలన రాష్ట్ర ఆర్థిక ప్రగతి పెరుగుతుందన్నారు. ప్రభుత్వం కేటాయిస్తున్న విధానం లోనే రాష్ట్ర జనాభా లో 56%శాతం ఉన్న బలహీన వర్గాలకు, 18%శాతం ఉన్న దళితులకు, 6%శాతం ఉన్న గిరిజనలకు, 8%శాతం ఉన్న మైనారిటీ లకు వారి పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధి, ఉద్యోగాల కోసం, ఆ కుటుంబం లోని మహిళల ఉపాధి కోసం, ఆ రంగాలలో నైపుణ్యం పొందాడానికి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు కు, వారి వసతుల కోసం, ఆ వర్గ ప్రజల సమావేశం కోసం, వారి పిల్లల వివాహల కోసం ప్రభుత్వం సహాయం చేయవలసిన బాధ్యత ఉందన్నారు. అందుకే వారి సామాజిక, ఆర్థిక పరిస్థితి మెరుగు పడడానికి ప్రభుత్వం అండగా నిలవాలని, అందుకోసం రాష్ట్ర రాజధాని అమరావతి కేంద్రంలో పూలే అంబేద్కర్ ఉపాధి కేంద్రాలు ఏర్పాటు కు 50 ఎకరాల భూమిని కేటాయించాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (%వ్రాూ%)వ్యవస్థాపకులు పోతుల నాగరాజు మంత్రులను కోరారు. తమ విన్నపంను పరిశీలించి జనాభాలో 88%శాతం ఉన్న బహుజన ప్రజల భవిష్యత్తు కోసం భూమిని కేటాయించి అక్కడ చేపట్టే అభివృద్ధి కార్యక్రమం కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని నాగరాజు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమం లో డా. పోతుల నాగరాజు తో పాటు యువత రాష్ట్ర అధ్యక్షులు శివరాం ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో పుస్తకాలు మరియు విద్య ఉపకరణాలు పంపిణీ



**గుంటూరు:జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ బధిర వికలాంగుల దినోత్సవం కార్యక్రమాలలో భాగంగా "సంఘ మిత్ర" మహమ్మద్ సిరాజుద్దీన్ సహకారంతో వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ మరియు శ్రీకృష్ణ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఏటుకూరు నందుగల అభినందన పిల్లల ఆశ్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, విద్య ఉపకారణాలు మరియు స్నాక్స్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు "సంఘ మిత్ర" మహమ్మద్ సిరాజుద్దీన్ పాల్గొని అక్కడి పిల్లలకు మోటివేషన్ స్పీచ్ తో పాటు వారి అవసరం నిమిత్తం ఇన్వర్టర్ ఒక నెలలో ఏర్పాటు చేస్తానని చెప్పారు. ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ చూపు లేకపోయినా, మాట వినికిడి లోపం ఉన్నప్పటికీ, ప్రపంచంలో మొట్టమొదటి గ్రాడ్యుయేట్ గా పేరుగాంచిన, బధిర దివ్యాంగుల సంక్షేమం కోసం తనజీవితాన్ని అంకితం చేసిన హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. పిల్లలందరూ చక్కగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని భవిష్యత్తులో వారు సమాజానికి సేవలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్, కోనంకి మురళీ కృష్ణ యాదవ్, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, జీవన్, హర్ష దుర్గాప్రసాద్ మరియు సతీష్ పాల్గొన్నారు.

## నిరుపయోగంగా పడి ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్



**చేజర్ల జూన్ 30 (వార్తాప్రభ)** మండలంలోని మాముడూరు గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన నిరుపయోగంగా పడి ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్. ఆ గ్రామ బిజెపి నాయకులు బాలయ్య నాయుడు మరియు గ్రామస్తులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఇక్కడ నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ కు తరలించాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ వస్తువులను వినియోగంలో లేనప్పుడు సంబంధిత కార్యాలయంలో వాటిని భద్రపరచాలని ప్రభుత్వానికి గండి పడకుండా చూడాలని వారు కోరారు. ఇక్కడే నిరుపయోగంగా పడి ఉండటం వలన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో విలువైన వస్తువులు పూర్తిగా చెడిపోయే ప్రమాదం ఉంది కాబట్టి ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు ఇక్కడ నిరుపయోగంగా పడి ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ని వెంటనే తరలించాలని వారు తెలిపారు.

## మయూరి శ్యాం నేతృత్వంలో చిన్నారుల సామూహిక జన్మ దిన వేడుక



**గూడూరు, జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మరియు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి డాక్టర్‌లి శ్యామసుందరరావు అలియాస్ మయూరి శ్యామ్ యాదవ్ దాతృతమ్ తో ఏ.పి.టి. డబ్ల్యూ. అర్. మినీ గురుకులం నందు ప్రతీ నెలా క్రమం తప్పకుండా జరిగే సామూహిక జన్మదినాలను 9 మంది విద్యార్థినుల చేత భారీ కేక్ ను కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ చదువు లేనిదే సమాజంలో గౌరవం లేదని అందుకే చేదువే మనకు ముఖ్యమన్నారు. అందుకే మీరందరూ ఇప్పటినుంచే ఇష్టపడి చదివి భవిష్యత్తులో మీరందరూ ఉన్నత స్థాయికి రావాలకి ఆకాంక్షించారు. అదే విధంగా తను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మ ఆశీస్సులు, తన తల్లిదండ్రులు కీర్తిశేషులు వనమ్మ, కృష్ణయ్య ల దీవెనలు తో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కల్యాణ మండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెడ్ మాస్టర్ మేరీ ప్రియత ,ఉపాధ్యాయునులు మరియు విద్యార్థునులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన అధికారి డి.ఆర్.శర్మ

- ఇగ్నో కి శర్మ అందించిన సేవలు ఆదర్శనీయం
- శర్మ పదవీ విరమణ సభలో పలువురు వక్తల కితాబు







**విజయవాడ పశ్చిమ, జూన్ 30:(వార్తా ప్రభ ప్రతినిధి)**వృత్తి పట్ల అంకితభావం, నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన అధికారి డాక్టర్ డి.ఆర్.శర్మ అని పలువురు వక్తలు కొనియాడారు. అలాగే ఇగ్నో లో ఆయన సేవలు ఆదర్శనీయమన్నారు. ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డి.ఆర్.శర్మ ఉద్యోగ విరమణ సందర్భంగా అభినందన సభ కొత్తపేట కె.బి.ఎన్.కళాశాలలో జరిగింది. డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.సుమలత మాట్లాడుతూ సహోద్యోగులతో స్థాయీభేదం లేకుండా శర్మ సత్సంబంధాలు కలిగిఉంటారన్నారు. డాక్టర్ బి.ప్రసాద్ బాబు మాట్లాడుతూ క్లిష్టమైన సమస్యలను తేలికగా పరిష్కరించగల నేర్పరితనం శర్మకు ఉందన్నారు. కె.బి.ఎన్.కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ దేశంలోని ప్రాంతీయ కేంద్రాల్లో అరుదైన సీనియర్ రీజినల్ డైరెక్టర్ హోదా పొందిన వ్యక్తి శర్మ అన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ సమర్థుడైన అధికారిగానే కాకుండా చక్కటి సాహితీవేత్తగా, రచయితగా శర్మ బహుముఖ ప్రజ్ఞ కలిగినవారని ప్రశంసించారు. కె.బి.ఎన్. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, ఇగ్నో డెప్యూటీ రిజిస్ట్రార్ సి. బాలచందర్, డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి.శరత్ చంద్ర తదితరులు శర్మను అభినందిస్తూ ప్రసంగించారు. ఇగ్నో బృందం శర్మను ఘనంగా సత్కరించింది.

# మధుసూదనరాజు పదవీ విరమణ నాకు ఎంతో నష్టంగా భావిస్తున్నా..

- మూతపడుతున్న గ్రంథాలయాలను పునరుద్ధరించిన నాయకుడు మధుసూదనరాజు
- ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమంలో ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్







**విజయవాడ పశ్చిమ జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సాధారణ ఉద్యోగి విరమణకీ, ఒక నాయకుడి ఉద్యోగ విరమణకీ ఎంతో వ్యత్యాసం వుంటుందన్నారు ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్. ఆదివారం ఉదయం విద్యాధరపురంలోని ఎన్. కన్వెన్షన్ హాలులో డాక్టర్ కళ్ళేపల్లి మధుసూదనరాజు ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యాసాగర్ మాట్లాడుతూ- గ్రంథాలయ శాఖలో చిరు ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించిన మధుసూదనరాజు అంచెలంచెలుగా ఎదిగి గ్రంథాలయ ఉద్యోగుల సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేయడం అసాధారణ విషయమన్నారు. మధుసూదనరాజుతో మూడు దశాబ్దాల అనుబంధముందన్నారు. నేను జిల్లా నాయకుడిగా పని చేసిన ఇన్నాళ్ళూ నాతో నడిచి, ఇప్పుడు నేను ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించగానే ఆయన పదవీ విరమణ చేయడం నాకు ఎంతో నష్టంగా భావిస్తున్నానన్నారు. మరో అతిథి లైలా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ- కళ్ళేపల్లి మధుసూదనరాజు గ్రంథాలయాల పురోభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆ కృషిలో నన్ను కూడా భాగస్వామ్యుణ్ని చేయడం నాకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. మరో అతిథి డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ- గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా ప్రభుత్వంతో చర్చించి మూతపడుతున్న స్థితిలో వున్న గ్రంథాలయాలను కూడా పునరుద్ధరించిన నాయకుడు మధుసూదనరాజు అని అన్నారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్మన్ బండారు హనుమంతరావు, హీరో శోభన్బాబు మేనల్లుడు వేగి రాజా, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ డీడీ పీర్ అహ్మద్, ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం, రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్ అసోసియేషన్, స్టేట్ వైడ్ శోభన్ సిండికేట్ నాయకులు, వివిధ జిల్లా గ్రంథాలయ సంస్థల నాయకులు, హీరో శోభన్బాబు అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మధుసూదనరాజు-శ్రీమతి పార్వతి దంపతుల్ని ఘనంగా సత్కరించారు.

# బాపులపాడు మండలంలో 1200 ఓటర్లు మించిన పోలింగ్ బూత్లు పునర్వ్యవస్థీకరించాలి

## బాపులపాడులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన తహశీల్దార్ బి.మురళీకృష్ణ



**హనుమాన్ జంక్షన్, జూన్ 30(వార్తాప్రభ)**భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ సూచనలతో ఈరోజు ఉదయం బాపులపాడు తహశీల్దారు కార్యాలయంలో మండల తహశీల్దారు బి.మురళీకృష్ణ అధ్యక్షతన మండలస్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మండలానికి సంబంధించిన ఓటర్ల జాబితా పరిస్థితి, పోలింగ్ బూత్ ల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా బి.మురళీకృష్ణ మాట్లాడుతూ గన్నవరం నియోజక వర్గంలో నేటికి నాలుగు మండలాల్లో 2,79,107 మంది ఓటర్లుగా నమోదయ్యారని, బాపులపాడు మండలంలో 72,101 మంది ఓటర్లుగా నమోదయ్యారని గత సాధారణ ఎన్నికలనాటికి మండలంలో 83 పోలింగ్ స్టేషన్లు వుండగా రాజకీయ పార్టీల ప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు బాపులపాడు మండలం, కాకులపాడు గ్రామం నుంచి విడగొట్టి రంగయ్యప్పారావుపేట గ్రామానికి ప్రత్యేకంగా 240 నెంబరుతో కొత్తగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టి.డి.పి. పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ మండలంలో మొత్తం ప్రస్తుతం వున్న 84 పోలింగ్ బూత్ లలో 7 పోలింగ్ బూత్ లలో 1200 ఓటర్లు మించి వున్నారని, వీటిని పునర్వ్యవస్థీకరించి 2 పోలింగ్ స్టేషన్లుగా విడగొట్టి పోలింగ్ సమయంలో ఓటర్లు నిర్ణీత సమయానికే సక్రమంగా ఓట్లు వేసుకోవటానికి అవకాశం కల్పించాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో పి.ఎస్.నెం. 184 సింగన్నగూడెం, పి.ఎస్.నెం. 197, 198 మల్లవల్లి, పి.ఎస్.నెం.209, 218, 221 బాపులపాడు పోలింగ్ స్టేషన్లను విశాలమైన ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఇదే విషయాలను గన్నవరం నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరుగారికి వ్రాసిన విజ్ఞాపన పత్రాని తహశీల్దారు బి. మురళీకృష్ణకు అందజేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వడ్డి శివనాగేశ్వరరావు (జనసేన), తోట మురళి (బి.జె.పి.), క్లస్టర్ ఇన్చార్జి సి.హెచ్. లక్ష్మీనారాయణ, ఎలక్షన్ సెల్ అసిస్టెంట్ వి.వి.శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం సంస్థాన రాజ వంశీకులచే తురగా సూర్యారావుకు పురస్కారం



**కాకినాడ :జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డాక్టర్ తురగా సూర్యారావుకు పిఠాపురం సంస్థాన రాజ వంశీకులు రాజారావు వెంకట మహీపతి రామరత్నరావు బహదూర్ పిఠాపురంలోని కోటలో ప్రతిష్టాత్మక ప్రతిభా పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించి అభినందించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల కోసం చేస్తున్న సేవల్ని అభినందించారని, ఎంతో ఘన చరిత్ర ఉన్న పిఠాపురం సంస్థాన రాజ్య వంశీకులచే ప్రతిష్టత్మక పురస్కారం పొందడం ఎంతో ఆనందంగా ఉందని తురగా సూర్యారావు తెలిపారు.

ఘనంగా యువ నేత పంతం సందీప్ పుట్టినరోజు వేడుకలు

## శాండీ ఆధ్వర్యంలో 150 మంది రక్తదానం,పలు సేవా కార్యక్రమాలు





**కాకినాడ:జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యువనేత, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ పుట్టినరోజు వేడుకలు కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ గ్లాస్ హౌస్ సెంటర్లో గల శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకులో జన సైనికుడు శాండీ ఆధ్వర్యంలో భారీ కేకు కట్ చేసారు. సుమారు 150 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా బన్ను విచ్చేసి రక్త దానం కార్యక్రమం ప్రారంభించి దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ యువసేన వ్యవస్థాపకులు డాక్టర్ సతీష్,శేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు.

## మిక్సిడ్ డబల్స్ లో ఆరోన్, వైశాలిలకు స్వర్ణ పతకం

### 20వ జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నీ



**విజయవాడ పశ్చిమ జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హర్యానాలోని పంచాకులలో 26 నుండి 30 వరకు జరిగిన 20వ జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు స్వర్ణ పతకం కైవసం చేసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. మిక్సిడ్ డబల్స్ విభాగంలో ఎస్.ఆరోన్ రోనల్ డిన్ హెూ (అనంతపురం), ఏ.శ్రీ వైశాలి (కృష్ణాజిల్లా)ల జోడి స్వర్ణ పతకం సాధించినట్లు పేర్కొన్నారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ బాలుర, బాలికల జట్లు ప్రాతినిత్యం వహించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణ పతకం సాధించిన క్రీడాకారులను అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, తదితరులు అభినందనలు తెలిపారు.

## త్రాగునీటి పైపుల మరమ్మత్తులను పరిశీలించిన చైర్పర్సన్



**నందిగామ జూన్ 30 (వార్తా ప్రభ):**ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో కీసర తాగునీటి సరఫరా స్కీమ్ నుంచి పట్టణ మంచినీటి ట్యాంకుల సముదాయం వరకు ప్రధాన మంచినీటి సరఫరా పైపులైన్లకు లీకేజీ ను మరమ్మత్తులు చేపట్టినట్టు మునిసిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి తెలిపారు. సోమవారం కోర్టు రోడ్డు ట్యాంకుల రోడ్డు డివిఆర్ కాలనీ చర్చి దగ్గర తదితర ఆరు ప్రధాన పైపులైను మరమ్మత్తులను చైర్పర్సన్ కృష్ణకుమారి పర్యవేక్షించారు. పట్టణ ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనక ముందే మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని సిబ్బందికి ఆమె ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో మున్సిపల్ ఏఈ ఫణి శ్రీనివాస్, ఫీట్టర్ రంగారావు, సచివాలయం కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం పలు అభివృద్ధి కార్యక్రమాలు

## వేనూతుల కాటమరాజు, గంగాభవాని దేవస్థానం చైర్మన్ గుమ్మ గంగరాజు యాదవ్ వెల్లడి



**మార్కాపురం, జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):** శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం వద్ద భక్తుల సౌకర్యార్థం చేపట్టవలసినటువంటి కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మ గంగరాజు యాదవ్ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ పరిశీలించారు. త్వరలో ఆలయం పరిసర ప్రాంతాల్లో సుమారు 18 లక్షల రూపాయల వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోరు ఏర్పాటు చేయిస్తానని ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ ఎరిక్సన్ బాబు హామీ ఇవ్వడంతో అందుకు సంబంధించిన స్థలాన్ని కూడా కమిటీ పర్యవేక్షించడం అయినది. ప్రతి గురు, ఆదివారాల్లో వస్తున్నటువంటి వందలాది మంది భక్తులకు సరైన సౌకర్యాలను మెరుగుపరచడం కోసము మరియు వారి మొక్కులు తీర్చుకొనుటకు ఇప్పటివరకు ఉన్నటువంటి ఆలయం ముందు భాగం కాకుండా ఇంకొంచెం తూర్పు వైపునకు ఏర్పాటు చేయుటకు స్థలాన్ని కొలత వేయడం జరిగింది. ఆలయం ముందు భాగము పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా ఈ మార్పులు చేయడమైనది.. అదేవిధంగా ఇప్పటికే 25 లక్షల రూపాయలతో ప్రారంభించిన టువంటి భోజనాశాలను ఇంకా అభివృద్ధి చేయుటకు అనేకమంది యాత్రికులు ముందుకు వస్తున్న సందర్భంలో తదుపరి కమిటీ సమావేశంలో తీర్మానించి సంబంధిత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఇప్పటికే బోర్ల ద్వారా వస్తున్నటువంటి నీటిని భక్తులు వాడుకుంటున్నారని ఎవరైనా భక్తులు పెద్ద సంఖ్యలో సహకరిస్తే మినరల్ వాటర్ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేయుటకు ఆలయ కమిటీ ఒక ప్రకటనను విడుదల చేసింది. మంచినీటి వసతి లేక ,ఇబ్బందులు పడుతున్న భక్తుల దాహార్తిని తీర్చేందుకు సుమారు నాలుగు లక్షల రూపాయలు వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు భక్తులు ఎవరైనా ఉంటే కమిటీ చైర్మన్ నెంబర్ 9966401 003 మరియు ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ 9966595555 నంబర్లకు ఫోన్ చేసి వివరము తెలుసుకోవాల్సిందిగా మనవి చేయడమైనది. ఆలయ పునర్నిర్మాణాన్ని కూడా సంబంధిత పండితులను,స్థపతులను సంప్రదించి పునః నిర్మాణ కార్యక్రమాలను చేపట్టిన కూడా కమిటీలో ఏర్పాటు చేసినటువంటి అజెండా ద్వారా చర్చించి ముందుకు వెళ్తామని ఆలయ కమిటీ చైర్మన్ తెలియజేశారు. ఇప్పటికే మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాద్ ,మార్కాపురం ఫారెస్ట్ డి ఎఫ్ ఓ మరియు అనేక శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి రెవిన్యూ డిపార్ట్మెంట్ ,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కలిసి శ్రీ కాటంరాజు గంగాభవాని దేవస్థానం యొక్క స్థల పరిధులను నిర్ధారించవలసినదిగా కోరి ఉన్నాము. ఆ స్థలానికి సరైన హద్దులు చూపించి హద్దురాళ్ళు వేసుకునే లాగున సర్వే జరిపించి సహకరిస్తామని మార్కాపురం సబ్ కలెక్టర్ హామీ ఇచ్చి ఉన్నారు. ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నా భక్తులు ముందుకు వస్తున్నటువంటి పరిస్థితుల్లో సర్వే జరపని కారణంగా అనేక ఇబ్బందులను కమిటీ ఎదుర్కొంటున్నది... ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ,మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ ఎరిక్సన్ బాబు కాటంరాజు స్వామి మీద భక్తితో, సహకరించి సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో 30 ఎలక్ట్రికల్ స్తంభాలు, వైర్లను ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలను అలంకరించినటువంటి సందర్భంగా కమిటీ వాటన్నిటినీ పరిశీలించి అందుకు సహకరించిన ఎరిక్షన్ బాబుకు అభినందనలు తెలియజేశారు. ఈరోజు ఆలయ సందర్శనకు వచ్చినటువంటి సుమారు 300 మంది భక్తులు ఆలయం చుట్టుపక్కల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడాన్ని ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. కమిటీ భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి చేసే కార్యక్రమాల్లో తమ తమ గ్రామాల్లో నుంచి పూర్తి ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి వారు తెలియజేయడమైనది. భవిష్యత్తులో యాదవ,యాదవేతర భక్తుల పూర్తి సహాయ సహకారాలతో నూతనంగా ఆలయాన్ని పెద్ద స్థాయిలో నిర్మించడానికి ఇప్పటికే తీర్మానం జరిగిందని సంబంధిత మేధావుల యొక్క సలహా సంప్రదింపుల అనంతరం పూర్తిస్థాయిలో ఆలయ పునర్నిర్మాణం గురించి ప్రకటన జారీ చేస్తామని కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పిఎల్ పి యాదవ్ తెలియజేశారు. ఈనాటి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ రియల్, సుంకేసుల పాముల పోట్రాజు పెద్దిరాజు యాదవ్, రాగాల ఈశ్వర్ యాదవ్, పాలంకయ్య యాదవ్ లతోపాటు పలువురు యాదవ సోదరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం..

## -కేడీసీసీ బ్యాంకు జనరల్మేనేజర్ కొరివెళ్ల



**గుడివాడ జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):** జూన్ నెల ఆఖరి సమావేశం సోమవారం మానవతా ఆఫీస్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో క్రొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన కార్యవర్గ సభ్యులు పాత కార్యవర్గ సభ్యులు సమన్వయం తోటి సభకి అందరిని పరిచయం చేశారు. ఈ సమావేశంలో కేడీసీసీ బ్యాంకు జనరల్మేనేజర్గా పనిచేసిన కొరివెళ్ల కృష్ణ ప్రసాద్ ని సన్మానించారు. జూన్ నెలలో జరిగిన మానవతా సంస్థ ఖర్చులను సభ ముందు ఉంచడం జరిగినది. అలాగే మానవతా సంస్థ చేసిన సేవలను మరియు ఫ్రీజర్ బాక్సులు శాంతి రథాలు ఉపయోగించుకున్న వివరాలను వివరించారు. ముఖ్య అతిథి చేతుల మీదుగా వైద్య సహాయము ఇద్దరు వ్యక్తులకు అనగా దుడ్డు నాగ పద్మ మరియు కంచర్ల బాలదిత్యనకు 5000 రూపాయలు చొప్పున వైద్య ఖర్చుల నిమిత్తము వితరణ చేశారు. ఉదయం జరిగిన మానవతా సమావేశంలో సభ్యులందరికీ అల్పాహార విందును శ్రీమతి గుత్తారాంప్రసాద్ నళిని దంపతులచే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశమునకు అన్నపరెడ్డి గోపిరెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు దండమూడి జయలక్ష్మి, జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ పొట్లూరి వీర శేషగిరిరావు, గుడివాడ సంస్థ చైర్మన్ వేణుగోపాల్ రావు, కన్వీనర్ ఉప్పలపాటి మారుతి ప్రసాద్, కార్యదర్శి నందమూరి పద్మజ మరియు కార్యవర్గ సభ్యులు సభ్యులు అందరూ పాల్గొన్నారు ఈ సమావేశంలో 45 మంది సభ్యులు పాల్గొన్నట్లు కార్యదర్శి నందమూరి పద్మజ పేర్కొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడకు 2024

## -25 సం॥కి 20 ప్రతిష్ఠాత్మక అవార్డులు



**గుడివాడ :జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ సేవా సంవత్సరంలో అనేక విశిష్ట కార్యక్రమాలను నిర్వహించి, 3020 రోటరీ జిల్లా స్థాయిలో అత్యున్నతంగా నిలిచింది. ఇటీవల రాజమండ్రిలో నిర్వహించిన జిల్లా అవార్డు ప్రదానోత్సవంలో మా క్లబ్‌కు మొత్తం 20 అవార్డులు లభించడం గర్వకారణంగా ఉంది. ప్రధాన అవార్డులు ఉత్తమ అధ్యక్షుడు, ఉత్తమ కార్యదర్శి, ఉత్తమ క్లబ్, గవర్నర్ క్లబ్ ఎక్సలెన్స్ అవార్డు, పోలియో ప్లస్ సొసైటీ చాంపియన్ క్లబ్, రోటరీ ఫౌండేషన్‌కు అత్యధిక విరాళం ఇచ్చిన క్లబ్, సభ్యత్వం పెంపు అవార్డు, రక్తదాన శిబిరం నిర్వహణ ద్వారా జిల్లా లక్ష్యం సాధించిన క్లబ్‌గా గుర్తింపు, గవర్నర్ అధికారిక సందర్శనను విజయవంతంగా నిర్వహించినందుకు. వృత్తి సేవ, మాతృత్వం–శిశు ఆరోగ్యం, పర్యావరణం, విద్య, ఆరోగ్యం, సామాజిక సేవల విభాగాల్లో విశిష్ట సేవలకు సంబంధించి 8 అవార్డులు యువజన సేవా కార్యక్రమాల నిర్వహణకు అభినందన రోటరీ ఫౌండేషన్‌కు 1000 యుఎస్‌డి విరాళం ఇచ్చినందుకు రెండు ప్రత్యేక మిడ్‌టర్మ్ అవార్డులు.. ఇన్ని వార్డులు విజయవంతంగా సాధించిన అధ్యక్ష, కార్యదర్శులను క్లబ్ కౌన్సిలర్స్ రొటేరియన్ జి.బాబు శ్రీకర్, రొటేరియన్ డాక్టర్ పి.విశ్వేశ్వరరావు క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ పురస్కారాలు మా క్లబ్ సభ్యుల అంకితభావం, నిస్వార్థ సేవా దృక్పథం మరియు సంఘానికి ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనం. ఈ విజయాన్ని సాధించడంలో భాగమైన ప్రతి రొటేరియన్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ అధ్యక్షుడు, కార్యదర్శి లు మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉత్తమ సేవలతోనే సమాజంలో గుర్తింపు



**హనుమాన్ జంక్షన్, జూన్ 30(వార్తాప్రభ)**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఇటీవల బదిలీపై వెళ్లిన ఐదుగురు ఉపాధ్యాయులను ప్రస్తుతం ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు సమక్షంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు లోదర్వాల్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మంచి సేవలు అందించినప్పుడే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని అన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు మద్దాయికుంట జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా బదిలీ అయ్యారు. పరస రాజేష్, జవాజి పద్మ, బి రాజశేఖర్, వెలమర్తి రవిబాబు వివిధ పాఠశాలకు బదిలీపై వెళ్ళారు. ప్రస్తుత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బోర్రా శ్రీనివాసరావు, కే వెంకట కుమారి, ఎస్ రాంబాబు, కన్నా నాగ పోతురాజు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు శాలువా, పువ్వుల బొకే మరియు జ్ఞాపికలు అందజేశారు. ప్రస్తుతం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

# కలెక్టరేట్ ముందు విద్యార్థుల తల్లిదండ్రుల అందోళన

**నల్లగొండ, జూన్ 30(వార్తాప్రభ):** జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థుల పేరెంట్స్ ఆందోళనకు దిగారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రైవేట్ స్కూళ్లలో అధికారులు డ్రా తీసి సీట్లు ఇచక్చారు. వారికి ఫీజు రియంబర్స్మెంట్ కాకపోవడంతో స్కూలు యాజమాన్యాలు పిల్లలను బయటకు పంపిస్తున్నాయి.

# మౌలిక వసతుల కల్పనకు కృషి: ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్ జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తూ దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్లు కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక 50వ డివిజన్ లలిత నగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు గ్రామాలకు ఉపాధి హామీ పథకం,15వ ఆర్థిక సంఘం,స్టాంపు డ్యూటీ నిధులు విడుదల అవుతుండడంతో పల్లెల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధికి నిధుల కొరత ఉన్నందున అనుకున్న మేర అభివృద్ధి జరగడంలేదన్నారు. త్వరలోనే లలిత నగర్ కాలనీలో రోడ్లు, డ్రైన్లు, పార్కు అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే నానాజీ హామీనిచ్చారు . అనంతరం ఎమ్మెల్యే నానాజీని కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే. శ్రీరామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుమ్మల పద్మ, తాటికాయల వీరబాబు, అడబాల సత్యనారాయణ,మనోజ్ కుమార్, వెంకటరత్నం,మురళీ మనోహర్, టీవీ రమణమూర్తి, సురేష్ బాబు, కృష్ణ చౌదరి, సిహెచ్ .లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంకు పౌరసన్మానం.



**కాకినాడ : జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధులు మరియు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో ఆదిత్య విద్యాసంస్థల అధ్యక్షుడు నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షతన శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ కు పౌరసన్మానం ఆదిత్య విద్యాసంస్థల ప్రాంగణం శ్రీనగర్లో జరిగింది. నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షత వహించగాడిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి,బిజెపి కాకినాడ అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావుఆదిత్య యూనివర్సిటీ ప్రొ- ఛాన్సలర్ ఎన్. సతీష్ రెడ్డి,ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాల డైరెక్టర్ ఎన్. సుగుణ రెడ్డి మాట్లాడారు. చెవ్వూరి రవి (కాకినాడ మండలం విద్యాశాఖాధికారి), హబీబ్ భాషా (డిగ్రీ , పీజీ కాలేజ్ అసోసియేషన్ అధ్యక్షుడు), మతుకమల్లి శ్రీవిజయ్ (స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు), ఘంటసాల బ్రహ్మాజీ (ఎఫిలియేటెడ్ ప్రైవేట్ మేనేజ్మెంట్ కాలేజీల అధ్యక్షుడు), ఏ. సూర్యనారాయణ (తూర్పుగోదావరి జిల్లా ప్రెసిడెంట్), డి.శాంతికుమార్ (ఓకేషనల్ జూనియర్



కాలేజ్ రాష్ట్ర అధ్యక్షుడు), పలివెల వెంకటరమణ (ప్రైవేట్ జూనియర్ కాలేజ్ అసోసియేషన్ అధ్యక్షుడు), చింతాడ ప్రదీప్ కుమార్ (పి.ఆర్.టి.యు.), లంకలపల్లి శ్రీనివాస్ (ఎస్.టి.యు.) అధ్యక్షుడు, చలపతి (ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు), తిలక్ బాబు (శాసనమండలి ఎన్నికల కోఆర్డినేటర్), వాకాడ వెంకటరమణ (చిన్నా మాస్టర్- యంగ్ మైండ్స్ అధ్యక్షుడు) తదితరులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.సన్మాన గ్రహీత, ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్.ఎల్.సి. పేరాబత్తుల రాజశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

# ప్రజల ఆరోగ్యమే అసలైన సంపద-ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**వత్సవాయి జూన్ 30 (వార్తప్రభ)** గ్రామంలో గల హై స్కూల్ లో జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి లోపములు ఉన్నవారికి ఉచితంగా కళ్ళజోడులు, శుక్లముల ఆపరేషన్లు చేయుట మరియు మోకాల్లు, కీళ్లు నొప్పులకు సంబంధించిన ఆర్థోపెడిక్ శిబిరం చెవి, ముక్కు, గొంతు సమస్యలకు సంబంధించి శిబిరం, స్కూల్ పిల్లలకు, గ్రామ ప్రజలకు జనరల్ వైద్య పరీక్షలు షుగరు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయుటకు గాను మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్ తో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి క్యాంప్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే అసలైన సంపద అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో సహాయకరంగా ఉంటాయన్నారు.ఈ మెగా వైద్య శిబిరంలో వివిధ శాఖల నిపుణులైన డాక్టర్లు హాజరై ఉచితంగా వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సేవలను అందుకున్నారు. శిబిరాన్ని విజయవంతం చేయడంలో వైద్య సిబ్బంది, వాలంటీర్ల సహకారాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు.అనంతరం వత్సవాయి, షేర్ మహమ్మద్ పేట ప్రభుత్వ స్కూల్లో చదువుకొని త్రిబుల్ ఐటి లో సీటు సాధించిన ముగ్గురు విద్యార్థులకు శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి,తొండపు జగన్ మోహన్ రావు, కట్టా వెంకట నరసింహారావు, నెల్లూరి శ్రీనివాసరావు, చిట్టూరి రమేష్, పెద్ది రామారావు, కనతాల రామకృష్ణ, ఉప్పుగండ్ల రాధాకృష్ణ, నర్మనేని శ్రీను, మరియు వత్సవాయి, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కులాలకు సముచిత సామాజిక న్యాయం చేయాలి

## ప్రభుత్వానికి అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం నేతల విజ్ఞప్తి



**విజయవాడ పశ్చిమ జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో 6 శాతం పైగా వున్న చేనేత కులాల అభివృద్ధికి ప్రభుత్వం ముందడుగు వెయ్యాలని అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ సత్యనారాయణ, సూరేపల్లి రవికుమార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం గాంధీనగర్ లోని బ్రాంచి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ– ఆంధ్ర ప్రదేశ్ లో ఆర్థికంగా వెనుకబడిన చేనేత కులాలను ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలిచ్చి ఆదుకోవాలన్నారు. అలాగే పద్మశాలి కార్పొరేషన్కి తగనన్ని నిధులు మంజూరు చేయాలని, దాంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరించే విధంగా కఠినంగా అమలు చేయాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి సూరేపల్లి రవికుమార్ మాట్లాడుతూ– చేనేత కులాల వారు ఆర్థిక వెనుకబాటుతనం వల్ల ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనే పరిస్థితులు లేనందున వారికి ప్రభుత్వం నామినేటెడ్ పదవులు, శాసనమండలి, రాజ్యసభల్లోనూ, కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు చెందిన పద్మశాలి, ఇతర చేనేత కులాల వారికి అవకాశం కల్పించి సముచిత సామాజిక న్యాయం చేయాల్సిందిగా కోరారు. అమరావతి మరియు సింహాచలం దేవస్థానాలలో పద్మశాలి అన్నసత్రాలకు స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కలిమిశ్రీ, చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మహా న్యూస్ పై భౌతిక దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం

## కలెక్టరు షాన్మోహన్ ను కలిసిన జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ )



**కాకినాడ,జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ మహా న్యూస్ కార్యాలయంపై బి ఆర్ ఎస్ కు చెందిన వ్యక్తులు దాడులు జరిపి విధ్వంసం సృష్టించటాన్ని జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) తీవ్రంగా ఖండించింది.జిల్లా కలెక్టరు షాన్మోహన్ కు జాప్ కమిటీ సోమవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ఎస్.ఎమ్.కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రసారం చేసిన వార్తలపై అభ్యంతరాలు ఉంటే వివరణ ఇవ్వడం, చట్టపరంగా లీగల్ నోటీసులు ఇవ్వడం అలా కాని పక్షంలో ప్రెస్ కౌన్సిల్ అఫ్ ఇండియాకు పిర్యాదు చేయడం వంటి మార్గాలు ఉండగా, అందుకు విరుద్ధంగా గుండాలతో దాడులు చేయటాన్ని కలెక్టరు దృష్టికి తెచ్చారు.తెలంగాణ ప్రభుత్వం తక్షణమే దాడులకు పాల్పడిన బి ఆర్ ఎస్ శ్రేణులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేసారు.కాకినాడ జాప్ అధ్యక్షుడు ఎంఎన్ఎస్ కనకాద్రి మాట్లాడుతూ వార్తలపై అభ్యంతరాలు ఉంటే ఏకంగా మీడియా కార్యాలయం పై దాడి చేయడం, రౌడీలతో కలిసి ఆస్తులు ధ్వంసం చేయడం దారుణమని పేర్కొన్నారు. ఇది మీడియా పై బెదిరింపులుగా భావిస్తున్నామన్నారు. .మహా న్యూస్ కార్యాలయానికి రక్షణ కల్పించడంతోపాటు, కార్యాలయంలో జరిగిన నష్టాన్ని వారి నుంచే రికవరీ చేయాలని, దాడికి పాల్పడిన వారు అందుకు ప్రేరేపించిన వారిపై చట్టపరంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని జాప్ నేతలు కోరారు. జిల్లా కలెక్టరు షాన్మోహన్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మంతెన శ్రీనివాస్ వర్మ,కట్ట వెంకట్, గీసాల శ్రీనివాస్, పరమేష్, శ్రీహరి, వెంకట్,మంగా వెంకట శివ రామకృష్ణతో పాటు పలువురు జాప్ సభ్యులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ సంబరాలలో పాల్గొన్న ఎంపీపీ పీఎం వనజాక్షి రాజేష్ దంపతులు



**విస్సన్నపేట జూన్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో సుదీర్ఘకాలంగా ఏ కొండూరు మండలంలో ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ చేసిన కొండా రాజ్ కుమార్, ఆరోగ్య శాఖకు చెందిన దయా మణిల రిటైర్మెంట్ ఫంక్షన్లకు విస్సన్నపేట ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు హాజరై పట్టు శాలువాలతో సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో ఘన సన్మానాలు నిర్వహించారు. ఇదే కార్యక్రమంలో మత బోధకులు పౌలు రెడ్డి, షాలెం ప్రార్థన మందిరం నిర్వాహకులు సిజెడబ్ల్యూకే బాబు, టైటాస్ మరియు విస్సన్నపేట ఇందిరానగర్ వాసులు విరివిగా పాల్గొని రాజకుమార్ దంపతులకు దయామణి దంపతులకు ఆత్మీయ పూర్వక సన్మానాలు నిర్వహించారు.

## మహా టీవీ కేంద్ర కార్యాలయం పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

### జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ పాత్రికేయులు

**జగ్గయ్యపేట జూన్ 30 (వార్తప్రభ)**హైదరాబాదులో మహా టీవీ ప్రధాన కార్యాలయంపై శనివారం జరిగిన దాడిని నిరసిస్తూ జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ కు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఏపీడబ్ల్యూజే నాయకుడు ముత్యాల సైదేశ్వర రావు, సీనియర్ పాత్రికేయులు టిఎల్ఎన్ ఆచార్యులు మూర్తి, యలదండి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్అడహాక్ కమిటీ సభ్యులు.అల్లి రవిచంద్ ,మైలా విజయపాల్.ఎస్. శ్రీనివాసరావు.డి. రామకృష్ణ. ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్కే నజీర్ మీరా, చింత శ్రీనివాసరావు, మాసెట్టి రమేష్ బాబు,శివాజీ ,కే ఎల్ న్ ప్రసాద్, ఆనంద్, జై వెంకట్రావు, వి ఎస్ ఎల్ ప్రభాకర్, ఆశీర్వాదం, సిహెచ్ రమేష్, రమణారావు, రామకృష్ణ, లు పాల్గొన్నారు

# జాడలేని ఆహార సలహా సంఘాలు

● కిరాణా షాపుల్లో నాణ్యతలేని సరుకులు ● కనిపించని ధరల సూచిక బోర్డులు ● ఇష్టాను సారంగా ధరలు పెంచి సరుకులు అమ్ముతున్న వ్యాపారస్తులు దోపిడీకి గురవుతున్న వినియోగదారులు ● పట్టించుకోని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు,మైలవరం మండలాల్లోని బహిరంగ మార్కెట్లో నిత్యవసర వస్తువులను వ్యాపారస్తులు అధిక ధరలకు అమ్ముతూ వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తున్నారు.కిరాణా షాపుల్లో వ్యాపారులు నిత్యవసర సరుకులపై ఇష్టమొచ్చినట్లుగా ధరలు పెంచేస్తున్నారు. సరుకుల్లో నాణ్యత కూడా ఉండటం లేదు.సర్వం కల్తీమయం చేస్తూ వినియోగ దారుల నడ్డి విరుస్తున్నారు.గృహ వినియోగదారులకు ఉపయోగించే (డొమెస్టిక్) ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టకుండా చూసేవారు.అధిక ధరలను నియంత్రించాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.ధరల నియంత్రణకై గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల హయాంలో ప్రతి మండలంలో ఆహార సలహా సంఘ కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి తహశీల్దార్ కార్యాలయాలలో సమావేశాలు నిర్వహించేవారు.ఇప్పుడు ప్రభుత్వాలకు ఆ జాడే లేదు.





**మైలవరం/జి.కొండూరు,జూన్ 30 (వార్తాప్రభ) :** బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకుల ధరల నియంత్రణకై ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆహార సలహా సంఘ సమావేశాలు నిర్వహించేవారు.కాంగ్రెస్,టీడీపీ ప్రభుత్వాల హయాంలో ఈ ఆహార సలహా సంఘ సమావేశాలు జరిగేవి.గత కొన్నేళ్ళుగా సంఘ సమావేశాల జాడేలేదు.ప్రస్తుత ప్రభుత్వం ఆహార సలహా సంఘాలను నియమించకపోవడంతో కిరాణా షాపుల్లో, రైతు బజార్ లలో నిత్యవసర సరుకుల ధరల నియంత్రణపై అదుపు తప్పింది. ఆహాల సలహా సంఘానికి తహసీల్దారు చైర్మన్ గా వ్యవహరిస్తారు.ఎంపిపి, జెడ్పీటీసీ, వినియోగదా రులు సంఘాల ప్రతి నిధులు, వివిధ రాజకీయ పార్టీల నుంచి పలువురు నాయకులు, పాత్రికేయుల నుంచి ఒకరిద్దరు చొప్పున సంఘ సభ్యులుగా ఉంటారు. ప్రతి మూణ్నెల్లకోసారి తహసీల్దారు కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహిస్తారు.ఈ సమావేశంలో ధరలను నియంత్రించడానికి తీసుకోవాల్సిన చర్యలు, రేషన్ దుకాణాలకు సక్రమంగా సరుకులు అందుతున్నాయా? లేదా? ప్రతి వ్యాపార దుకాణా లలో ధరల పట్టికలు ఉండేలా చర్యలు తీసుకోవడం, గృహవాసరాలకు వినియోగించే గ్యాస్ సిలెండర్లు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవడం తదితర అంశాలపై చర్చిస్తారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చౌకధరల దుకాణంలో బియ్యంతో పాటు తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులను అందజేసేవారు. అనంతరం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బియ్యం,పంచదార, కందిపప్పు, గోధుమపిండి వంటి సరుకులు సరఫరా చేసేవారు. ఇక్కడ ప్రజా అవసరాలను గుర్తించి సరుకులు సరఫరా చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆహార సలహా సంఘాలు ఏర్పాటు చేస్తే సంఘ సభ్యులు ప్రజల అవసరాలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే అవకాశం ఉంటుంది. రాష్ట్రం లో ఎక్కడా కూడా ఈ ఆహార సంఘ సమావేశాలు జరగటం లేదు. ఈ సంఘాలపై ప్రభుత్వం దృష్టి సారించక పోవడం ఏమిటని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బహిరంగ మార్కెట్లో ధరల నియంత్రణకై మళ్ళీ ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

## చౌటపల్లి పంచాయతీ రికార్డులను పరిశీలించిన నోడల్ అధికారి రజావుల్లా





**గుడివాడ,జూన్ 30 (వార్తాప్రభ) :** స్వచ్ఛ్ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025 కార్యక్రమంలో భాగంగా మండల లెవెల్ నోడల్ ఆఫీసర్ రజావుల్లా (డివిజనల్ పంచాయతీ అధికారి, మచిలీపట్నం) గుడివాడ మండలములోని చౌటపల్లి గ్రామ పంచాయతీ నందు అంగన్వాడి కేంద్రాల మరియు చెత్త నుండి సంపద తయారి కేంద్రం తాలూకు రికార్డులు తనిఖీ చేశారు. వర్షాకాలం సందర్భంగా మం॥లోని అన్ని పంచాయతీలలో పారిశుద్ధ్యం పక్కాగా అమలు చేయాలనీ ఈ సందర్భంగా రజావుల్లా ఆదేశించారు. తరువాత అంగన్వాడీ భవనాల్లో పిల్లలను ఏవిధంగా చూస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో రహదారులు, డ్రెయిన్లు తదితర వాటి గురించి కార్యదర్శి హరికృష్ణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.హరికృష్ణ, గుడివాడ డిప్యూటీ ఎంపీడీవో జీ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చూపుతున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ



**గుడివాడ,జూన్ 30 (వార్తాప్రభ) :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నందివాడ శాఖ నెలాఖరు సమావేశం అధ్యక్షులు కొల్లి సుధాకరరావు అధ్యక్షతన నందివాడ –కొండపల్లి కన్వెన్షన్ నందు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డైరెక్టర్ గూడపాటి వెంకటేశ్వరరావు, పిన్నమనేని. వేణుగోపాలరావు, కొల్లి సుధాకరరావు, కొడాలి పూర్ణచంద్రరావు, దండూరి కోటేశ్వరరావు, రాజులపాటి చంద్రశేఖరావు, గోగిరెడ్డి వెంకటరెడ్డి, వీర్ల లోకేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. డైరెక్టర్ గూడపాటి వెంకటేశ్వరరావు తన వంతుగా సమాజ సేవా కార్యక్రమంలో పాల్గొంటు, సమాజ సేవ చేయడం గుర్తించిన మానవ స్వచ్ఛంద సేవా సంస్థ నందివాడ శాఖ వారు సోమవారం రోజున కొండపల్లి కన్వెన్షన్ నందు ఘనంగా సన్మానించినారు. సమాజ నిర్మాణమే మానవత ధ్యేయంగా పనిచేస్తున్న నందివాడ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ శాఖవారిని పలువురు గ్రామస్తులు అభినందనలు తెలియ చేసినారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**గుడివాడ,జూన్ 30 (వార్తాప్రభ) :** తెలుగు మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి ఆధ్వర్యంలో సోమవారం మమత వృద్ధాశ్రమం నందు ఆండాలమ్మ సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం ఈ కార్యక్రమంలో హాజరైన వారు మెరుగుమాల బ్రహ్మయ్య, సూరిబాబు, రామలక్ష్మి, ఎం రమాదేవి, వరలక్ష్మి, వరలక్ష్మీ వ్రతం నాగరాజు, శ్రావణి గారుబ్రహ్మయ్య, తమ్మినేని రామ్మోహన్ రావు, సూరిబాబు బి రాధాకృష్ణ, సిహెచ్ ఈశ్వరి, జొన్నలగడ్డ రామలక్ష్మి, ఎన్ రమాదేవి, వరలక్ష్మి, పి నాగరాజు, శ్రావణి, ఎం సుకృతి భూలక్ష్మి ఈ కార్యక్రమానికి పై వారందరూ సహకరించినారని వీరమాచినేని శైలజ గారు తెలియపరిచారు.




గుడివాడ సీసీఎస్ సీఐ ఇంజరపు రమణమ్మకు అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా అందించింది. ఈ పురస్కారాన్ని చెన్నై మైలాపూర్‌లోని భారతి విద్యాభవన్‌లో ఆదివారం జరిగిన వేడుకలో అందించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, పోలీస్ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

**–గుడివాడ,జూన్ 30 (వార్తాప్రభ) :**

## ఆంధ్రప్రదేశ్ మోడల్ గా నిలిసిన పెనుగంచిప్రోలు కుర్రోడు...







**పెనుగంచిప్రోలు,జూన్ 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మోడల్ గా నిలిచినా పెనుగంచిప్రోలు కుర్రోడు. పెనుగంచిప్రోలు కు చెందిన యాక్టోర్ పాషా ఇటీవల జరిగిన మోడల్ ఫాషన్ షో లో ఆంధ్రప్రదేశ్ మోడల్ గా నిలిచాడు.మోడల్సే కాకుండా సినిమా రంగంలోను హీరో గా కొన్నీ సినిమాలు తీసీ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.ఇతను పెనుగంచిప్రోలు గ్రామం లోని 1 వ వార్డు లో దివంగత షేక్ కరీము ల్లా కుమారుడు యాక్టోర్ పాష. ఇతను అంతం, డిట్టేకర్ శాఖ, పోలాన్, చిన్న చిన్న సినిమాలల్లో హీరోగా నటించాడు.ఇతను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ మోడల్ గా పెనుగంచిప్రోలు క ర్రోడు నిలవడంతో గ్రామం లోనీ పెద్దలు అభినందనలు తెలుపు తున్నారు.

## పిఠాపురం సంస్థాన రాజ వంశీకులచే తురగా సూర్యారావుకు పురస్కారం



**కాకినాడ,జూన్ 30 (వార్తాప్రభ) :** డాక్టర్ తురగా సూర్యారావుకు పిఠాపురం సంస్థాన రాజ వంశీకులు రాజారావు వెంకట మహీపతి రామరత్నరావు బహదూర్ పిఠాపురంలోని కోటలో ప్రతిష్టాత్మక ప్రతిభా పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించి అభినందించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల కోసం చేస్తున్న సేవల్ని అభినందించారని, ఎంతో ఘన చరిత్ర ఉన్న పిఠాపురం సంస్థాన రాజ్య వంశీకులచే ప్రతిష్టత్మక పురస్కారం పొందడం ఎంతో ఆనందంగా ఉందని తురగా సూర్యారావు తెలిపారు.

## ఇబ్రహీంపట్నం క్రైమ్ ఎస్సైగా సేనాపతి శ్రీనివాస్



**ఇబ్రహీంపట్నం,జూన్ 30 (వార్తాప్రభ) :** ఇబ్రహీంపట్నం క్రైమ్ ఎస్సైగా సేనాపతి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ఇబ్రహీంపట్నంలోనే క్రైమ్ ఎస్సైగా పనిచేశారు. ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లి సింగ్ నగర్, గవర్నర్ పేట పోలీస్ స్టేషన్లలో లాండ్ ఆర్డర్లో పనిచేశారు. ఈయన వెళ్లినప్పటి నుండి ఇబ్రహీంపట్నం క్రైమ్ ఎస్సై లేకపోవడంతో ప్రస్తుత సీఐ చంద్రశేఖర్ ఉన్నతాధికారులతో మాట్లాడి పట్టుబట్టి సేనాపతి శ్రీనివాస్ ను క్రైమ్ కు తీసుకొచ్చారు.సేనాపతి శ్రీనివాస్ గతంలో పలు ప్రతిష్టాత్మక కేసులు చేదించిన అనుభవం ఉంది. ఉన్నతాధికారుల ప్రశంసలతో పాటు, ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్నారు. ఇబ్రహీంపట్నం రాకతో క్రైమ్ కేటుగాళ్లు కు సింహాసనం గా మారనున్నారు సేనాపతి.

## శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి నూతన దేవాలయ నిర్మాణం కు 10 లక్షలు16/ రూ. విరాళం



**పెనుగంచిప్రోలు, జూన్ 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు (ఒక నాటి పెద కాంచీ పురం) గ్రామంలో అతి పురాతన కాలం నాటి శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి నూతన దేవాలయ నిర్మాణం, పూర్తి గా రాతి కట్టడం కొరకు పెనుగంచిప్రోలు గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు కర్ల హనుమంత రావు కుమారుడు అమెరికాలో స్థిరపడిన కర్ల నాగ శేషు ధర్మ పత్ని రాధిక లు,వారి కుమార్తెలు భవిత కృష్ణ, తరుణిక కృష్ణ లతో ఆదివారం స్వామి వారి ని దర్శించి, స్వామి వారి ఆశీస్సులు పొంది, విరాళంగా పది లక్షల పదహారు 10,00016/బి రూపాయలు ఇచ్చినారు. వారి కి ధన్యవాదాలు తెలుపుతూ, వారికి, వారి కుటుంబ సభ్యులకు, శివ భగవాన్ ఆశీస్సులు ఏళ్ల వేళ లా వుండాలని కోరుకుంటున్నా మని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ట్రస్టు చైర్మన్ వాసిరెడ్డి బేనార్జీ, మరియు ట్రస్టు సభ్యులు తెలిపారు.

## కార్మికుల సమస్యలపై ధర్నా



**తిరువూరు,జూన్ 30 (వార్తాప్రభ) :** తిరువూరు ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని జూలై 4న విజయవాడలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టడం జరుగుతుంది ఈ ధర్నాని జయప్రదం చేయాలని. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బలగాని వెంకటేశ్వరావు మాట్లాడుతూ... విజయవాడ కార్పొరేషన్ లో ఇంజనీరింగ్ కార్మికులు 25 నుండి సమ్మె చేస్తూ ఉన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం 26,000/– ఇవ్వాలని. కార్మికులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి. లేనియెడల జులై నాలుగు తర్వాత రాష్ట్రంలో ఇతర మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులందరూ కూడా సమ్మెలో ఉంటారని తెలియజేస్తూ. ఈరోజు ఇంజనీరింగ్ విభాగంలో అన్ని డిపార్ట్మెంట్ల కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జులై 4న విజయవాడ తరలి వెళ్తున్నామని మరియు జూలై 4 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు మరియు ఇతర కార్మికులను కలుపుకొని సమ్మెకు వెళు తున్నామని జూన్ 10వ తేదీన గత కమిషనర్ లోవరాజుకి సమ్మె నోటీసు అందజేయడం జరిగిందని నూతన కమిషనర్ మనోజ మేడం గారికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ నాయకులు వాసు బాజీ మోహన్ రావు మస్తాను రఫీ నారాయణ కందుల శ్రీను కలాం సుజాత పావని మరియు ఇంజనీరింగ్ అన్ని విభాగంలో కార్మికులు పాల్గొన్నారు

## యుద్ధప్రాతిపదికగా పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించండి..



**గుడివాడ,జూన్ 30 (వార్తాప్రభ) :** మీ కోసం కార్యక్రమంలో టిడ్కో కాలనీ ప్రజల సమస్యలను మున్సిపల్ కమిషనర్ కు తెలియజేసిన గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ (ఆర్కె).. ఈ సందర్భంగా ఆర్కె మాట్లాడుతూ స్థానిక టిడ్కో కాలనీలో పారిశుద్ధం సరిగ్గా లేకపోవడం వల్ల చిన్న పిల్లలు వృద్ధులు అనారోగ్యం పాలవుతున్నారని, దయచేసి మానవత హృదయంతో ప్రభుత్వ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికగా కాలనీలో చెత్తా, చెదారం, వీధిలైట్లు మరియు డ్రైనేజీ వ్యవస్థని సరిచేయాలని, అదేవిధంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రతిరోజు ప్రభుత్వ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి గుడివాడ పట్టణ అభివృద్ధి కోసం పాటుపడుతుంటే ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఎక్కడ వేసిన గొంగళి ఎక్కడ అన్నట్టు, ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని మండిపడ్డారు, ఎన్డీఏ కుటమీ ప్రభుత్వము అంటే ప్రజా ప్రభుత్వమని, ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలని స్వచ్ఛ గుడివాడ అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంకా రాంబాబు, సత్య, చరణ్, గుడివాడ పట్టణ బిజెపి మహిళా అధ్యక్షురాలు బోనం గోపిక పాల్గొన్నారు.

## అష్టదిగ్బంధంలో మహిళా రైతు పి జి ఆర్ ఎస్ కు ఫిర్యాదు



**విస్సన్నపేట,జూన్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొర్లమండ గ్రామంలో ధమాలపాటి అరుణ సత్యనారాయణ దంపతులు పాతిక సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న మామిడి తోటకు వెళ్లకుండ నెలరోజులుగా అసైన్డ్ ల్యాండ్ రహదారికి తాళం వేయటంతో తిరువూరు ఆర్డీవో మరియు విస్సన్నపేట మండల తాసిల్దార్ లకు పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదులు చేసినట్టు దంపతులు ఇరువురు మీడియా సమావేశం లో తెలియజేశారు. మామిడికాయలు ఉండగానే కంచి వేశారని 306 /1 సర్వే నంబర్ భూమి తమ ధర్మపత్ని అరుణ పేరున ఉన్నట్లు భర్త సత్యనారాయణ తెలిపారు. తిరువూరు ఆర్డీవో మాధురి, విస్సన్నపేట మండల తహసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి లకు వేరువేరుగా వినతి పత్రాలు ఈరోజు అందించామని సర్వే చేసి తగు న్యాయం చేస్తామని చెప్పారన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి కీ బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్న మహిళలు



**పెనుగంచిప్రోలు, జూన్ 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికి ఆషాడ మాసం మొదలు కావడం తో ఆషాడ బోణాలు మొదలై నాయి. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు లోని సత్రం సెంటర్ వడ్డెర పల్లె ల్లోని మహిళలు వందల సంఖ్య లో ఆదివారం అమ్మ వారికి రాజకీయాలకు అతీతంగా ఇంటి ఒంటికి మహిళలు, పిల్లపాపలతో అమ్మ వారి ఆలయం కు తరలి వచ్చి వారి మొక్కులు తీర్చుకుని శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిని దర్శించుకున్నారు..ఈ పూజా కార్యక్రమంలో మహిళలు తో పాటు పురుషులు కూడ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాతిక్వారీలలో ఆగని రిగ్ బ్లాస్టింగ్.....!

● భీకరమైన ధ్వనులకు కంపిస్తున్న ఇంటి భవనాలు ● రిగ్ బ్లాస్టింగ్ లకు అనుమతులు నిల్

● పట్టించుకోని రెవిన్యూ, మైనింగ్ శాఖ అధికారులు






**జి.కొండూరు,జూన్ 30 (వార్తాప్రభ) :** రాతి క్వారీలలో అనుమతులులేని రిగ్ బ్లాస్టింగులతో ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం,కంచికచర్ల మండలాలు దద్దరిల్లి పోతున్నాయి.ఈ రాతి క్వారీలలో నిబంధనలకు విరుద్ధంగా రిగ్ బ్లాస్టింగ్ లు చేస్తున్నా రెవిన్యూ, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదు. రాతి క్వారీలలో 150 నుంచి 180 అడుగుల మేర రిగ్ బోర్లు వేసి జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రికల్ డిటోనేటర్లతో పాటు ఇతర పేలుడు పదార్థాలను ఉపయోగించి కొండలను పేల్చడం వల్ల ఆ భీకరమైన ధ్వనులకు భూమి కంపించి చుట్టుప్రక్కల సుమారు 10 కిలోమీటర్లు పరిధిలో ఉన్న పక్కా గృహాలు, భవనాలపై వత్తిడి పెరగటం తో గోడలు బీటలు వారుతున్నాయి.కిటికీల తలుపులు శబ్దం చేస్తూ ఒక్కోసారిగా అటూ ఇటూ కొట్టుకుంటున్నాయి.ఇంటిలో ఉన్నవారు భూ ప్రకంపనాలకు ఉలిక్కి పడుతున్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలు సైతం హడలిపోతున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులకు కనీసం చీమ కుట్టినట్లైనా లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాయంత్రం 6 గంటలు అవుతుందంటేనే ప్రజలు భయపడుతున్నారు. రాతిక్వారీలలో క్వారీల నిర్వాహకులు ట్రాక్టర్లకు అమర్చిన కంపర్సన్ల తో రిగ్ బోర్లు వేస్తున్నారు.ఆ తరవాత అతి శక్తి వంతమైన జిలెటిన్ స్టిక్స్ మందును వాడి బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్నారు. రిగ్ బోర్లు వేయడం నిబంధనలకు విరుద్ధమని తెలిసినా క్వారీల యజమానులు అవేమి పట్టించుకోకుండా ప్రతిరోజు సాయంత్రం 6 గంటలు దాటిన తరువాత రిగ్ బ్లాస్టింగ్ లు చేస్తున్నారు. దీనివల్ల లక్షలాది రూపాయలతో నిర్మించుకున్న భవనాలు దెబ్బతిని శిథిలావస్థకు చేరుతున్నాయి.

**జి.కొండూరు లో.....** మండలంలోని గడ్డమణుగు లోయ ప్రాంతంలో క్వారీలు దక్కించుకున్న వారు, లీజు దారులు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. ఇష్టానుసారంగా బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్నారు. భారీ ఎత్తున రిగ్ బ్లాస్టింగ్ లు చేస్తూ ఖనిజ సంపద ను కొల్ల గొడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అటు మైనింగ్ శాఖా అధికారులు గానీ, ఇటు రెవిన్యూ శాఖా అధికారులు గాని పట్టించుకోక పోవడంతో కోట్లకు పడగెత్తుతున్న క్వారీల నిర్వాహకులు వారి వారి పనులు చక్కబెట్టుకుం టున్నారని ప్రజలు వాపోతున్నారు.మరోవైపు మైనింగ్, రెవిన్యూ శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది.కొంత మంది అవినీతి అధికారుల కారణంగానే ఈ విధంగా జరుగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. జి.కొండూరు మండలంలో సుమారు 30 కి పైగా గ్రానైట్, గ్రావెల్ క్వారీలు ఉన్నాయని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి.అయితే వీటిలో కొన్ని క్వారీలకు అనుమతులు, రెన్యూవల్స్ లేవని మైనింగ్ అధికారులు చెబుతున్నారు.పరిధికి మించి గ్రానైట్ క్వారీలను ఆక్రమించి ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారని వారంటున్నారు. ఒకే పరిమిట్ పై పదుల సంఖ్యలో లారీలు తిప్పుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.రాయల్టీ చెల్లించకుండా వారి వ్యాపారాన్ని విస్తరించుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

**కార్మికులతోనే బ్లాస్టింగులు:** గ్రానైట్ క్వారీలలో నిపుణుల పర్యవేక్ష ణలో మాత్రమే బ్లాస్టింగ్ లు చేయాలి.అలా కాకుండా క్వారీలలో పనిచేసే కార్మికులతోనే బ్లాస్టింగులు చేయిస్తున్నారు. నైపుణ్యం లేని సిబ్బందిని వాడటం వలన అక్కడ పనిచేసే వారికి కూడా ప్రాణాపాయం పొంచిఉంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాతి క్వారీలలో అనుమతులు లేకుండా రిగ్ బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్న క్వారీ యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా అభివృద్ధి చేస్తాం..

● అమరావతి క్వాంటమ్ వ్యాలీ ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పన లక్ష్యం ● 50కి పైగా యూనికార్న్ ల అభివృద్ధి ● చంద్రబాబు గారి సాంకేతిక విప్లవంలో సెకెండ్ చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ● అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో మంత్రి నారా లోకేష్




**అమరావతి,జూన్ 30 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అని, ప్రజారాజధాని అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మారుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హొటల్ లో నిర్వహించిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్ నకు హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఇతర అధికారులకు స్వాగతం. అమరావతి వర్క్ షాప్-2025కు మిమ్మల్ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నా. ఇవాళ ఈ సమావేశం దేశంలో అత్యుత్తమ క్వాంటమ్ మేధావుల సమావేశం మాత్రమే కాదు. దేశంలో ఓ కీలక మలుపు కానుంది. భవిష్యత్ లో రాబోయే సాంకేతిక విప్లవానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నేతృత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇస్తోంది.

**అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మారుస్తాం..** అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మార్చాలనేది మా లక్ష్యం. ఇక్కడ ఆలోచనలు ఆవిష్కరణలుగా, ఆవిష్కరణలు పరిశ్రమలుగా మారేలా ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇది ఒకరోజు కార్యక్రమం కాదు. ఇది దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా నిలవబోతోంది. క్యూబిట్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయో ఎలక్ట్రానిక్స్ వరకు, ఆల్గోరిథం అభివృద్ధి నుంచి అంతర్జాతీయ క్వాంటమ్ ప్రమాణాల వరకు మేం పూర్తిస్థాయిలో క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన 156 క్యూబిట్లను కలిగిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్-2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి రానుంది. ఇది చాలా గర్వించదగ్గ విషయం. ఆసియాలో మొట్టమొదటి క్వాంటమ్ ప్రమాణాల టెస్ట్‌బెడ్‌ను ఎన్పీఎల్, ఐఈఈఈ, సీయాక్, ఏడబ్ల్యూఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఐబీఎం, టీసీఎస్, హెచ్ సీఎల్, టెక్ మహీంద్ర వంటి అగ్రగామి సంస్థల సహకారంతో క్వాంటమ్ స్టార్టప్ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. ఈ కార్యాచరణకు వ్యూహాత్మక దూరదృష్టి ఉంది. ఇది ప్రధాని మోదీ గారు ప్రకటించిన జాతీయ క్వాంటమ్ మిషన్ కు అనుసంధానంగా, గ్లోబల్ భాగస్వామ్యాలతో నిర్మించడం జరుగుతుంది. ఐఐటీలు, ఐఐఎస్, టోక్యో యూనివర్సిటీల సహకారం తీసుకోవడం జరుగుతుంది.

**చంద్రబాబు గారి సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ..** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ. చంద్రబాబు గారు మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు నేను ఏడో తరగతి చదువుతున్నాను. దక్షిణాసియా క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది. సాఫ్ట్ వేర్ రంగానికి సిలికాన్ వ్యాలీగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు గారి విజన్ సాధనకు అనుగుణంగా పనిచేస్తూ ప్రపంచపటంలో అమరావతి క్వాంటమ్ కు చోటు దక్కేలా కృషిచేద్దాం.

**ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది..** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి లాంటి నాయకుడు ఉండటం మన అదృష్టం. విజన్ అంటే ఇప్పుడు వెలాసిటీ, ఇన్నోవేషన్. గ్లోబల్ రేస్ లో చేరడం కాదు.. మనమే దారిచూపాలి. ఫలితంగా ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది. క్వాంటమ్ సైన్స్ ను ఇంజనీరింగ్ లోనూ భాగం చేస్తున్నాం. అమరావతిని క్వాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా మారుస్తాం. ఇన్నోవేటివ్, స్టార్టప్ లకు ఈ క్వాంటమ్ వ్యాలీ పార్క్ ఓ లాంచ్ ప్యాడ్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండి సందీప్ పటేల్, ఐబీఎం క్వాంటమ్ అడాప్షన్ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రోడర్, టీసీఎస్ టెక్నాలజీ, స్టాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న, ఎల్ అండ్ టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, అడ్వైజర్ ఎంవీ సతీష్, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కే.మధుమూర్తి, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై శాకంబరీ ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



**విజయవాడ పశ్చిమ,జూన్ 30 (వార్తాప్రభ) :** ఇంద్రకీలాద్రిపై కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో సోమవారము ఉదయం కార్యనిర్వహణాధికారి వారి కార్యలయములో శాకంబరి ఉత్సవాలు-2025 సంధర్భముగా కార్యనిర్వహణాధికారి శ్రీ వి.కె. శీనానాయక్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ చేతులు మీదుగా బ్రోచర్ అవిష్కరణ చేశారు. కార్యక్రమములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వి.యస్.ఆర్.కోటేశ్వరరావు, డి.ఇ. రవీంద్ర, డి.ఇ కోటేశ్వరరావు, అసిస్టెంట్ కమీషనర్ సి.హెచ్.రంగారావు, పర్యవేక్షకులు సి.వి యన్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఆషాఢ శుద్ధ త్రయోదశి నుంచి పౌర్ణమి వరకూ 3 రోజుల పాటూ ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. మూడు రోజులపాటు జరగనున్న ఉత్సవాల్లో అమ్మవారు శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనం ఇస్తారు. వివిధ రకాలైన పళ్ళు, ఆకుకూరలు, కూరగాయలతో అమ్మవారికి అలంకరణ చేస్తారు. అమ్మవారి మూలవిరాట్‌తో పాటు ఆలయంలోని దేవతామూర్తులు, ఆలయ ప్రాంగణం అంత వివిధ కూరగాయలతో అలంకరణ చేస్తారు. ప్రతి ఏడాది ఆషాఢమాసంలో శాకంబరీ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.

# సమన్వయంతో అధికారులు ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జూన్ 30 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి డివిజన్ లోని కాలనీలల్లో,బస్తీలలో డ్రైనేజీ సమస్యలపై జలమండలి అధికారులు వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కృష్ణ వారి బృందంతో కలిసి ప్రత్యేక సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పొంగుతున్న డ్రైనేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. అధికారులు,వివిధ శాఖల అధికారులతో కలిసి ఒకరికోకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు.పాపిరెడ్డి నగర్,హెచ్ఏఎల్ కాలనీ మరియు పలు బస్తీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.అందుకు జిఎం కృష్ణ స్పందిస్తూ కార్పొరేటర్ ఆదేశాల మేరకు డివిజన్ లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం నరేందర్ రెడ్డి,మేనేజర్ అభిషేక్ రెడ్డి,మేనేజర్ సందీప్ రెడ్డి,పాపిరెడ్డి నగర అధ్యక్షులు కొండల్ రెడ్డి,వార్డ్ మెంబర్ రాంబాబు,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,హెచ్ఏఎల్ కాలనీ ప్రెసిడెంట్ పరశు రామ్,లింగారెడ్డి, కొండల్ రెడ్డి,కుమార్,సిద్దయ్య, శ్రీనివాస్ రెడ్డి,శంకర్,నరేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లోనైనా రోడ్డును తెరిపించే పోరాటం బీజేపీ ఎంపీ ఆధ్వర్యంలో చేస్తాం

**- బిజెపి ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్**




**శేరిలింగంపల్లి,జూన్ 30 (వార్తాప్రభ) :** మాదాపూర్ డివిజన్ లోని నవభారత్ నగర్ కాలనీ ప్రజలు గత 30 నుండి 40 ఏళ్ళుగా ఉపయోగిస్తున్న నవభారత్ నగర్ - కాకతీయ హిల్స్ రోడ్ ను ప్రైవేట్ ప్రాపర్టీ అని కొందరు వ్యక్తులు ప్రజల రాకపోకలను నిలిపివేస్తూ రోడ్ ను మూసివేయడంవల్ల ప్రజలను రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయగా, కాలనీ ప్రజలు,స్థానిక నాయకులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవభారత్ నగర్ కాలనీ వాసులు దాదాపు 40 ఏండ్లుగా కాకతీయ హిల్స్ కాలనీ మీదుగా వెళ్లే రోడ్ ను ఉపయోగిస్తున్నారని,మేము గతంలో కాలనీ సమస్యలపై మరియు పాదయాత్ర సమయంలో కూడా అదే రోడ్ ను ఉపయోగిస్తున్నారని,ఇప్పుడు అది ప్రైవేట్ ప్రాపర్టీ అని రాత్రికి రాత్రి ఇరువైపుల రోడ్ ను మూసివేసి మీకు వేరెవైపు నుండి రోడ్ మార్గం చూపిస్తామని నెలలు గడుస్తున్న ప్రత్యామ్నాయ రోడ్ ను ఏర్పాటు చేయకపోగా ఇంతవరకు ఉన్న రోడ్డు ను మూసివేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.ఆ ప్రైవేట్ ప్రాపర్టీ యజమానితో మాట్లాడడం జరిగిందని,10 రోజుల్లో కాలనీ వాసులకు రోడ్ సౌకర్యం కల్పించాలని,లేనిపక్షంలో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగిందన్నారు,జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు,ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు తెరిచే పోరాటం చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు,ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ,ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాక్రిష్ణ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ వేణు గోపాల్ రెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కురుమ,సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్,వైస్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి,సుమన్ నాయక్,సెక్రటరీ సత్యనారాయణ,లక్ష్మణ్,వినోద్, గణేష్ రెడ్డి,శ్రీనివాస్,సతీష్, సాయి,స్థానిక కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంతం సందీప్ పుట్టినరోజు వేడుకలు

● శాండీ ఆధ్వర్యంలో 150 మంది రక్తదానం ,పలు సేవా కార్యక్రమాలు




**కాకినాడ,జూన్ 30 (వార్తాప్రభ) :** కాకినాడ గ్లాస్ హౌస్ సెంటర్లో గల శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకులో శాండీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సుమారు 150 పైగా యువకులు కేకు కట్ చేసి అనంతరం రక్తదానం చేసారు. దీనికి ముఖ్య అతిథులుగా బన్ను ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ యువసేన వ్యవస్థాపకులు డాక్టర్ సతీష్,శేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు.

# 8025 పింఛన్ల పంపిణీకి శ్రీకారం

**-ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు**



**విస్సన్నపేట,జూన్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు తల సేమియా వ్యాధిగ్రస్తులు, పక్షవాత పీడితులు కిడ్నీ వ్యాధిగ్రస్తులు తదితరులకు ఉదయం ఏడు గంటల నుండి 3,45,08,500 రూపాయల పింఛను లను అందించనున్నామని ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు తెలియజేశారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ ఉండాలి




**విజయవాడ పశ్చిమ,జూన్ 30 (వార్తాప్రభ) :** స్విమ్మింగ్ పూల్ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా గాంధీనగర్ స్విమ్మింగ్ పూల్, ధర్నాచౌక్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ శ్రేయస్థాయి స్విమ్మింగ్ పోటీలు జరుగుతున్నప్పటికీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ నిర్వహించాలని, స్విమ్మింగ్ పూల్ లో వచ్చే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, షవర్, జిమ్, మరుగుదొడ్ల నిర్వహణ ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని, ఏమైనా మరమ్మతులు ఉన్న చో వెంటనే స్పందించి సత్వరముగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్విమ్మింగ్ పూల్ ఆవరణ పరిశుభ్రం గా ఉంచాలని, పూల్ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మొక్కలను పెంచాలని అన్నారు. పోటీలు జరుగుతున్న సమయంలో ప్రేక్షకులు వీక్షించేందుకు గ్యాలరీలు అభివృద్ధి చేయాలని అన్నారు. ధర్నా చౌక్ లో ఉన్న అన్న క్యాంటీన్ లో పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తూ ఎటువంటి మరమ్మతుల్లో ఉన్న వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ ద్వారా జరుగుతున్న పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధాన రహదారులలో మెషిన్లు తరచుగా పారిశుధ్య నిర్వహణ జరిపించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి. సత్యనారాయణ, పి. సత్యకుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యూసీడి) పి. వెంకట నారాయణ, డి. యఫ్. ఓ మాల్యాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, తదితర్లు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188